స్థాపితము 1925 రిజిస్టర్ నెం. A 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 38 : : హైదరాబాద్, గురువారం 9-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

**భారతదేశంలో 61,000 మంది విదేశీయులు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: 1960 నవంబరు 1 వ తేదీ నాటికి 61,044 మంది రిజిస్టరు అయిన విదేశీయులు భారతదేశంలో నివసిస్తున్నట్లు 1959 డిసెంబరు 1 వ తేదీన వారి సంఖ్య 55,65[illegible]గా ఉన్నట్లు తెలుస్తున్నది 16 ఏళ్ళలోపు వయస్సుగల పిల్లలు, శామ్వెల్సు దేశాలవారు, విదేశాల దూత్యప్రతినిధులు అధికారులు మొదలైన నమోదు చేసుకోనవసరం లేనివారి సంఖ్య ఇందులో చేరలేదు. రిజిస్టరు కాబడిన వారిలో యీ క్రింది వారు ఉన్నారు:- టిబెటన్లు- 16,889 పైనీయులు- 12 461, అఫ్ఘన్లు- 6,920, అమెరికన్లు 4.688, ఇరానియన్లు 4079, జర్మన్లు 3,494, బర్మీయులు 1.885 రష్యన్లు 1,629 ఇటాలియన్లు 1,161, పోర్చుగీసు 1,157 ఫ్రెంచివారు 982.

**"ప్లాట్లగొప్పవేలం"**

హైదరాబాద్ నగరములోని ప్రముఖ వ్యాపారకేంద్రమైన "చిక్కడపల్లి" బస్ స్టాండ్‌కు అనుకొని సిమెంటురోడ్డుపై గల వివిధ రకముల ప్లాట్లు ఈ 2-1931 ఆదివారం ఉ॥ 10-00 గం॥ వేలం చేయబడును. బ్యాంకుల భవనములకు, భోజన వసతి గృహములకు, దుకాణములకు అందమైన బంగ్లాల నిర్మాణమునకు తగియున్నవి.

సంప్రదించండి:

ఎస్టేట్ ఆక్షనీర్స్,
స్టేషన్‌రోడ్ - కాచిగూడ, హైదరాబాద్ (ఆం.ప్ర)
ఫోన్: 94369.

## భద్రతా సంఘంలో కాంగో చర్చవాయిదా

### బుముంబా సమస్యపై బెల్జియం, రష్యా ప్రతినిధుల వాగ్యుద్ధం

న్యూయార్క్, ఫిబ్రవరి 8

కాంగో కొత్తప్రధానిపాట్రిస్ లుముంబానువిడుదలచేయాలన్న సమస్యపై గత రాత్రి భద్రతా సంఘంలో అనుకూలముగా, ప్రతికూలముగా తీవ్రవాదోపవాదాలు జరిగినఅనంతరం తిరిగి తేదీ నిర్ణయం లేకుండా చర్చలు వాయిదా పడ్డాయి.

లుముంబా డిటెన్షన్‌వల్ల కాంగో సమస్యలో తీవ్రత అధికమయిందని లిబియాప్రతినిధి డా॥ మొహియుద్దీన్ ఫిక్రిని అభిప్రాయం వెల్లడించాడు. మిసాపాలిస్కే (యుగోస్లావియా) లుముంబా లేకుండా కాంగో సమస్య పరిష్కారం కాదన్నాడు.

కాని కాంగో ప్రతినిధి వారిస్టు తోలింకీ కాసవుబు తరపున మాట్లాడుతూ లుముంబాను ఏమిచేయాలన్న విషయం కాంగో ప్రజలు కాంగో న్యాయశాస్త్ర పరిజ్ఞానం తేల్చాల్సి ఉంటుందని వాదించాడు.

ఈక్వెడార్ ప్రతినిధి లియోపాల్డు బెనిగ్స్ కాంగోలో ఎన్ని మార్పులు సంభవిస్తున్నప్పటికీ సమితి తీసుకుంటున్న చర్యలు నిరాటంకంగా కొనసాగుతాయని అన్నాడు. పరిస్థితి ప్రశాంతపడే వరకూ యీ సమితి కృషి సాగాల్సిందేనని ఆశపడన్నాడు.

సిలియా, ఇండియా, యు.ఏ.ఆర్, కాంగో ప్రతినిధులు ముక్తసరిగా మాట్లాడారు.

అప్పుడు భద్రతాసంఘాధ్యక్షుడు సర్ పాట్రిక్ డీన్ సమావేశం శుక్రవారానికి లేదా సోమవారానికి వాయిదా వేయాలని సూచించారు. రష్యాప్రతినిధి జూరిన్ శుక్రవారానికి వాయిదావేస్తే బాగుంటుందన్నాడు. జూరిన్ మాట్లాడుతూ బెల్జియం సామ్రాజ్య వాదుల చేతులలో ఉన్న లుముంబా పరిస్థితివల్ల కాంగోలో ప్రభావమేర్పడిందన్నాడు. దానికి జవాబునిస్తూ బెల్జియం ప్రతినిధి వాల్టర్ లోరిడన్ లుముంబా బెల్జియం అధీనములో లేడనీ పూర్తిగా కాంగో అధికారుల అధీనములోనే ఉన్నాడనీ పేర్కొన్నాడు.

ఈ సందర్భములో రష్యా, బెల్జియం ప్రతినిధుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ ఘర్షణలో నేభద్రతా సంఘం వాయిదాపడింది

## భూటాన్ మహారాజుకు ఢిల్లీలో స్వాగతం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భూటాన్ మహారాజు జిగ్మీ డోర్జివాంగ్‌ఛక్ మూడు వారాల భారత పర్యట్యపై నేడు న్యూఢిల్లీకి వచ్చారు

కలకత్తా నుండి విమానంలో చేరిన జిగ్మీడోర్జివాంగ్‌ఛక్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ తదితర కేంద్ర మంత్రులు స్వాగత మిచ్చారు. ఆయన గౌరవార్థం 19 శతఘ్నులు ప్రేల్చబడ్డాయి. తరువాత ప్రముఖులు పరిచయంచేయబడ్డారు. పార్లమెంటు సభ్యులు భూటాన్ మహారాజుకు పూలమాలలు సమర్పించారు. గౌరవ వందన స్వీకారానంతరం ఆయన తాను బస చేస్తున్న హైదరాబాదు భవనానికి వెళ్ళారు. ఆయన వెంట భూటాన్ ప్రధాని తదితర ఉన్నతాధికారులు కూడా వచ్చారు.

## ఫతేసింగ్ - నెహ్రూ తొలి చర్చలు

### చాలభాగం పంజాబీ భాషలోనే సాగాయట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ యీ ఉదయం చర్చలు జరిపారు. ఈ సమావేశం సుహృద్భావ పూర్వకంగా ఆశాజనకంగా సాగాయని ఫతేసింగ్ అన్నారు.

ఈ ఉదయం 9-30 గంటలకు సంత్ ఫతేసింగ్ శ్రీ నెహ్రూను ఆయన కార్యాలయంలో కలిశారు. ఆయనతోపాటు చర్చల్లోసర్దార్ హర్చరన్ సింగ్ గుజ్రాల్, సర్దార్ గురుబక్షేసింగులు పాల్గొన్నారు గాని మొదటి అరగంట సేపు వీరులేరు.

నేటి చర్చలు అసంపూర్ణంగా సాగాయనీ తిరిగికానుమరో పరాయం చర్చలకు కబురు పంపుతానని నెహ్రూ అన్నారట సమావేశానంతరం ఫతేసింగ్ రాకేష్ గంజ్‌పాలు ద్వార్‌కు వెళ్ళి వివరాలను మాస్టర్ తారాసింగ్‌కు, ఇతర అకాలీ కార్యవర్గ సభ్యులకు తెలిపారు. రెండోసారి చర్చలో మీరుకూడ వెళ్తారా అని తారాసింగ్‌ను విలేఖరులు ప్రశ్నించగా అదంతా నెహ్రూ ఆహ్వానం మీద ఆధారపడి ఉంటుందన్నారు.

నెహ్రూకు పంజాబీ భాష తెలుసునని తాను చాలభాగం పంజాబీలోనే మాట్లాడారనీ ఫతేసింగ్ అన్నారు.

తారాసింగ్, ఫతేసింగ్‌లు మరికొన్నాళ్ళు ఢిల్లీలో ఉంటారు.

## రాజమండ్రిలో కలప కొత్త యంత్రాగారం

### మంత్రి శ్రీ పళ్లంరాజు శంకుస్థాపన: ఏజన్సీ ప్రాంతాల్లో 10 కోట్ల ఖర్చుతో కాఫీ తోటలు

రాజమండ్రి, ఫిబ్ర 8

అడవులలో లభించే కలపను సక్రమంగా వినియోగించు కొనుటకు వీలుగా రాజమండ్రిలో ఏర్పాటు కానున్న ప్రభుత్వ కలపకొత్త యంత్రాల కేంద్రానికి రాష్ట్ర అటవీశాఖా మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు యీనెలలో శంకుస్థాపనచేశారు కేంద్రానికి ఇక్కడ శంకుస్థాపన చేసే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాలలో 10 కోట్ల ఖర్చుతో కాఫీ గింజల ఉత్పత్తి క్షేత్రాలను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధంచేసిందని శ్రీ పళ్ళంరాజు ప్రకటించారు. ఆ ప్రాంతాలలోని 81 వేల యకరాలు భూమి వినియోగించ బడగలదని ఆయన పేర్కొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి ముందు ఆటవీశాఖ చీఫ్‌కన్సర్వేటర్ శ్రీ యం. పి. కరియప్ప మంత్రి శ్రీ పళ్ళంరాజుకు స్వాగతం చెప్పి దేశంలో రాజమండ్రి పెద్ద కలప వాణిజ్య కేంద్ర మని పేర్కొన్నారు. రాష్ట్రంలో నుంచే కాక మధ్య ప్రదేశ్‌లోని ఈ కేంద్రంలో కొత్త మిల్లు యంత్రాలు, కలప కర్మాగారం నెలకొల్పబడుతుంది ఇక్కడ రూలాలు, తలుపు చట్రాలు, కిటికీలు కర్ర ముక్కలు, సేకుకాని కలపస్తంభాలు వగైరా తయారు చేయబడతాయి. ఈ కేంద్రం 1961 సంవత్సరం ఆఖరుకు పని ప్రారంభించగల స్థితిలోకి వస్తుందని భావించబడుచున్నది.

బస్తరు ప్రాంతాలకుచెంది అడవుల కలప కూడా యిక్కడకు చేరుతుంది. అంతే కాకుండా యీ నగరంలో యేడాదికి సుమారు ఒక కోటి రూపాయలు కలప వర్తకం జరుగుతుందని ఆయన వివరించారు. రాజమండ్రి నుంచి కలప రాష్ట్రంలోని డెల్టా తాలూకాలకు మద్రాసు రాష్ట్రానికి పెరంబూరు రైల్వేవర్కుషాపులూంటి పారిశ్రామిక స్థలాలకు బెంగుళూరులోని హిందుస్తాన్ వైమానిక పరికరాల ఉత్పత్తి సంస్థకు విశాఖపట్నంలోని నావికాసామగ్రి ఉత్పత్తి సంస్థకు సరఫరా చేయబడుతున్నది. ఇంకా రాష్ట్రంలోని ప్రభుత్వప్రజా సంబంధపనులకు పరిశ్రమలకు వినియోగమవుతున్నదని శ్రీ కరియప్ప వివరించారు.

కాకినాడలోని అడవుల కన్సర్వేటరు శ్రీ జె బెర్జీ వందన సమర్పణ చేస్తూ ప్రపంచంలో యేడాదికి 1,350 మిలియన్ టన్నులు కలప ఉత్పత్తి అవుతున్నదని అందులో 8వంతల టన్నుల కలప వంటచెరుకుగా ఉపయోగపడుచున్నదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి అడవుల మీద సాలుసరి ఆదాయం 5[illegible] కోట్లు వస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వానికి దానిలో ఏటా మూడు కోట్లు ఆటవీ సంపదవల్ల లభిస్తున్నాయని చెబుతూ సాంకేతిక పద్ధతుల దృష్ట్యా దానిని రాష్ట్ర ప్రభుత్వం 12 కోట్లకు పెంచుకొనే అవకాశాలున్నాయని ఆయన వెల్లడించారు.

## సాలార్ జంగ్ మ్యూజియంలో

### ప్రత్యేక బిదిరీవేర్ ప్రదర్శనం

సాలార్జంగ్ మ్యూజియంలో మార్చి మొదటివారమందు ప్రత్యేక బిదిరీవేర్ వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతున్నది. మ్యూజియంలో ఉన్న వస్తువులేకాక ఈ ప్రదర్శన కొరకు పౌరులవద్ద నున్న వివిధ బిదిరీవేర్ వస్తువులుకూడా సేకరించబడుతున్నాయి. మ్యూజియం అధికారులు వాటిని జాగ్రత్తగా ఉంచి తిరిగి ఇచ్చివేస్తారు కాబట్టి ఎవరివద్దనైనా బిదిరీవేర్ సామగ్రి ఉంటే మ్యూజియం అధికారులకు ఇవ్వాల్సిందిగా కోరబడుతున్నది. ఈ వస్తువులు ఇవ్వదలిచినవారు 18, 19, 20 తేదీల్లో మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టరును సాయంత్రము 2నుండి 5లోపున కలువవచ్చు.

## ఆలేరు పంచాయతి సమితి ప్రారంభోత్సవం

### రాష్ట్ర ప్రణాళికా మంత్రిచే

ఆలేరు, ఫిబ్రవరి 8

ఆలేరు పంచాయతీ సమితికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖామాత్యులు శ్రీ పి. రంగారెడ్డి లాంఛనప్రాయముగా జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవము చేశారు. వేలాది ప్రజానీకము మంత్రివర్యులకు ఘనమైన స్వాగతాన్ని ఇచ్చారు. ఈ సందర్భములో ఏర్పాటు చేయబడిన ఒక సమావేశానికి నల్లగొండ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు మరియు శాసనశాసన అధ్యక్షుడయిన శ్రీ టి. వి. సీతారామారావు అధ్యక్షత వహించారు. ఆలేరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మీనర్సయ్య స్వాగతోపన్యాసాన్ని ఇచ్చారు. ప్రారంభోపన్యాసములో శ్రీ పి. రంగారెడ్డి ఈ విధంగా పేర్కొన్నారు:

పల్లెప్రాంతాలలోగల పేదరికాన్ని నిరసరాస్యతను నిర్మూలనచేయడానికి అధికార వికేంద్రీకరణ పథకం అమలులోనికి తేబడిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రివర్గం ఎలా బాధ్యత వహించి కృషిచేస్తుందో అదే విధముగా గ్రామ పంచాయతీలు గ్రామాలలో ఒక మంత్రివర్గంగా అభ్యున్నతికి కృషిచేయవలసన్నారు ఆలేరు పంచాయతీ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలకై రు. 12 లక్షలు ఖర్చు చేయవచ్చును. అందుకు 5 సంవత్సరములకు అదనముగా ప్రభుత్వం రు 10 లక్షలు ఇస్తుందన్నారు. ఈ మొత్తం 22లక్షల రూపాయలు సమితి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చును. కాని ఈ 22 లక్షల రూపాయలలోనే ఆలేరు పంచాయతీ సమితి అభివృద్ధిపథంలోనికి వెళ్తుందనుకోకూడదు. ప్రభుత్వ ఆర్థిక సహాయానికి ప్రజల సహకారము ఆర్థికముగా శ్రమదానరూపకముగా లభిస్తే అభివృద్ధిని అతిత్వరలో సాధించడానికి వీలుంటుందన్నారు. అందుకై ఆయా పంచాయతీకమిటీల అధ్యక్షులు ఆయా పంచాయతీకమిటీల ఆదాయాన్ని పెంచేవిధంగా ఏర్పాటుచేస్తూ గ్రామాభివృద్ధి సాధించడములో పంచాయతీకమిటీ అధ్యక్షులు పోటీలు పడవలెనన్నారు. ముఖ్యముగా పంచాయతీ సమితులు ఎవరైతే దారిద్ర్యంతో కృశిస్తున్నారో వారికి సహాయముచేసేందుకు ప్రయత్నించాలి. ఇట్టి సహాయాన్ని పొందిన ప్రతివ్యక్తిగూడా స్థానిక సంస్థలు దేశాభివృద్ధికి కృషిచేస్తున్నవని భావించుటనే అవకాశం ఏర్పడుతుందన్నారు. పంచాయతీ సమితులు సవతులుగా మారుచున్నవనే అపనింద మాత్రమువస్తే మనము ఏ అశయానికై తే కృషిచేస్తున్నామో అంతా నిష్ఫల మవుతుందన్నారు. అందుకై అప్రమత్తతతో స్వార్థరహితమైనకృషి అవసరమన్నారు. నేడు జరిగే ఎన్నికలవలన అభిప్రాయభేదాలు పొడచూపుతున్నవని ఎన్నికలు అవసరములేదనే అభిప్రాయాన్ని కలిగినవారు కొందరున్నారు. కాని ఈ వైషమ్యాలు, అభిప్రాయ భేదాలు ఒక పరిమితిలోనే యుంచాలి. ఎన్నికలలో వచ్చే శాశ్వతాలక వైషమ్యాలు ఎన్నికల అనంతము అంతరించి పోవాలి. ఎన్నికల తదనంతరం అన్ని పార్టీలు ప్రజానీకంయొక్క అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అఖిల భారత అంచనాల ప్రకారం మన ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో మూడవ స్థానము అక్రమించిందని తెలియజేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ టి.వి సీతారామారావు అధ్యక్షోపన్యాసాన్నిస్తూ మనది వ్యావసాయిక దేశము వ్యవసాయాభివృద్ధిపైననే మనదేశాభివృద్ధి ఆధారపడి యుంటుందన్నారు. గ్రామాలలో వ్యవసాయానికి ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించుకోవాలన్నారు. ప్రతి కుటుంబము ఒక ప్రణాళికను రూపొందించుకోవాలి కుటుంబ ప్రణాళికల నేర్పరచుకొనడంవలన కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుననన్నారు.

తదుపరి నల్లగొండజిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ పార్లమెంటు సభ్యులు శ్రీ వి. కాశీరాం ప్రసంగించిన అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ టి. వి. సీతారామారావుచే బహుమతుల ప్రదానము చేయబడినది. తదుపరి కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలాపాల అనంతరము సమావేశం ముగిసింది.

(మా. వి.)

## ఢిల్లీలో తుది టెస్టు క్రికెట్ పోటీ

### తొలినాటి ఆట వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత పాకిస్తాన్ జట్టుల మధ్య నేడిక్కడ ప్రారంభమైన తుది టెస్టు క్రికెట్ పోటీలో మొదటి దినం ఆట ముగిసే సమయానికి భారత జట్టు 2 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. స్కోరు వివరాలు ఇలా ఉన్నాయి.

ఇండియా 2 వికెట్ల నిష్టానికి 164 పరుగులు; ఎం. ఎల్. జయసింహ బి. ఫరూఖ్ 27; ఎన్. కె. ట్రాక్టర్ బ్యాటింగ్ 54; సూర్తి. సి. ఇంతియాజ్, బి ఫజల్ 64; మీంజేకర్ బ్యాంటింగ్ 6; ఇతరాలు (నోబాల్స్ 6, బైస్ 5, లెగ్‌బైస్ 2-); మొత్తం 164. ఫాల్ ఆఫ్ వికెట్లు- 1/43, 2/150 బౌలింగ్ వివరాలు ఇవి: మహమూద్ హుసేన్ 18/8/28/0, ఫజల్ మహ్మద్ 15/8/28, ఫరూక్ 15/0/48/1, హనీఫ్ మహమ్మద్ 10/4/19/0, ఇంతియాజ్ అలం 10/2/80/0.

## మహారాష్ట్ర భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు

బొంబాయి, ఫిబ్రవరి 8

మహారాష్ట్ర శాసనసభలో యీ వేళ రివెన్యూ మంత్రి శ్రీ వి. పి. నాయక్ భూకమతాల పరిమితిబిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు ప్రకారం భూమి గరిష్ఠ పరిమితి మాగాణి భూమి అయితే 16 నుండి 48 ఎకరాల వరకు, మెట్ట భూమి అయితే 84 ఎకరాల నుండి 156 ఎకరాలవరకు నిర్ణయించబడింది.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

### ఫిబ్రవరి 17 నుంచి 27 వరకు యాదగిరిలో

హైదరాబాద్, ఫిబ్ర 8

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు యీ నెల 17 నుంచి 27 వరకు జరుగుతాయి. ఈ సందర్భములో నిత్యం అర్చన, వాహనసేవలు నిర్వహించబడతాయి 26 న విద్యుత్పూజ, 27 న శతఘటాభిషేకం జరుగుతాయి, అంతేకాకుండా వేదాధ్యయనం కవితాగోష్ఠి విద్వద్గోష్ఠి పారాయణాదులు నిర్వహించుటకు దేవస్థాన పాలకవర్గం అవసరమయిన యేర్పాట్లను చేస్తున్నట్లు భావించబడుచున్నది.

## జబల్పూరులో తిరిగి కలహాలు, కాల్పులు

### 12మంది చనిపోయారనీ, 38 మందికి గాయాలు తగిలాయనీ వార్తలు

### నగరంలో కర్ఫ్యూ, 308 మంది అరెస్టు

జబల్పూరు, ఫిబ్ర 8

గత అర్ధరాత్రి జబల్పూరులో హింసా చర్యలకు దిగిన జన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు రెండుసార్లు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఉదయం అందిన వార్తల్నిబట్టి రాత్రి సంఘటనలలో కనీసం12 మంది చనిపోయారనీ, 38 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది.

నగర పోలీసు కమిషనర్ శ్రీ సి. ఎల్. గుప్తా, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి కల్లోల ప్రాంతాలలో పర్యటించారు.

ఈ ఉదయం కూడా మరోసారి పోలీసుకాల్పులు అవసరమయ్యాయి. నేటి సాయంత్రం 6 నుండి ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 6వరకు నగరంలో కర్ఫ్యూ విధించ బడింది. మొత్తం యీ మతకలహాల సందర్భంగా 308 మంది అరెస్టు చేయబడ్డారు.

ఆదివారంనాడు ఉపసంహరించుకోబడిన సైనిక గస్తీ తిరిగి జబల్పూరులో ఏర్పాటు చేయబడింది.

శనివారంనాడు ఒక కాలేజి కాలికపై ఇరువురు మరోమతస్తులు అత్యాచారం జరిపారనీ ఆ బాలిక ఆత్మహత్య చేసుకున్నదనీ వెల్లడిన వదంతులు ఆధారంగా జబల్పూరులో తీవ్రవాతావరణం ఏర్పడి మత కలహాలు సంభవించిన విషయం పాఠకులెరిగినదే. నిన్నరాత్రి తిరిగి కొట్లాటలు ప్రారంభమయ్యేవరకు సోమ, మంగళవారాలలో నగరం ప్రశాంతంగానే ఉన్నట్లు వార్తలు చేరాయి. గత రాత్రి కొట్లాటలలో కాగడాలు, దాత్రికవు బుడ్లు విచ్చలవిడిగా వాడబడ్డాయి.

## మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు

### ఉపాధ్యాయ, సంఘ ఎన్నికలు

మహబూబునగరం, ఫిబ్ర 8

స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాలలో జనవరి 29 నాడు జిల్లా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు కేంద్రసంఘ కార్యదర్శిగారగు శ్రీ సుబ్రమణ్యం గారి అధ్యక్షమున జరుపబడి దిగువ సభ్యులు జిల్లా సంఘ కార్యవర్గముగా ఎన్నుకోబడిరి.

శ్రీయుతులు బి. జానకిరాం (అధ్యక్షులు, జయరామన్, నారాయణరెడ్డి (ఉపాధ్యక్షులు) అహసన్ బిన్ సుల్తాన్ (కార్యదర్శి) వేణుగోపాలాచార్యులు, గంగన్న (సహాయ కార్యదర్శులు) జాఫర్ షరీఫ్ (కోశాధిపతి) వి. వెంకటరత్నం (ఆడిటరు) వి. రామస్వామి (జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరీ.

ఎన్నికల తర్వాత ఈ సమావేశములో సంఘ అభివృద్ధిని గురించి, పే కమిటీవారి వేతనాలలోని అవకతవకల గూర్చి, ఉపాధ్యాయుల బదిలీల గూర్చి, జిల్లా పరిషత్తులోని ఉపాధ్యాయుల స్థితిగతులు గూర్చి, తెలంగాణ రక్షణలగూర్చి తీర్మానములు గావింప బడినవి.

## గణతంత్ర దినోత్సవం

యెల్లారెడ్డి, ఫిబ్రవరి 8-

గత నెల 26న రిపబ్లిక్ దినోత్సవమును ఉత్తమూరు గ్రామంలో మంచి వైభవోపేతముగా జరిపితిమి. బడిని రంగు రంగుల కాగితములతో శృంగారించితిమి. కార్యక్రమ సందర్భము గురించి 7-30గం॥లకు ఝుండా పైకి ఎగురవేసితిమి. ఈ దినోత్సవము గురించి శ్రీయల్. కిష్టారెడ్డిగారు సహాయ ఉపాధ్యాయులు శ్రీ జి. బాలయ్యగారు మరియు గంగారాం మొదలగువారు ఉపన్యసించనైనది. తదనంతరము 2 గంటలనుండి 6 గంటలవరకు కుర్రవారులకు ఆటలపోటీలు జరిపించి గెలిచిన బాలురకు శ్రీ విఠలయ్య పర్‌పంచ్ గారిని అధ్యక్షునిగా చేయించి బహుమతులు వారిచే పంచనైనది. శ్రీ ఘటుకొండిక్ మొకద్దం మరియు పోలీసు గ్రామము యాచారం బడిపిల్లలకు బహుమతుల కొరకు 10 రూపాయలు సహాయము చేసినారు. మరియు వైశ్య సంఘమునుండి పాఠశాలయొక్క బోర్డు తయారుచేసి ఇవ్వనైనది తరువాత ప్రధానోపాధ్యాయులు ధన్యవాదములు అర్పించిరి. ఇట్టి కార్యక్రమము రాత్రి సమాప్తమైనది.

## మానవపాడువద్ద సహకార చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు

### రాజోలిబండా పథకం వినియోగంతో కృషి: మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ తలంపు

మహబూబ్‌నగర్, ఫిబ్ర 8

జిల్లా పరిషత్ అధ్యక్షులు, విధాన మండలి సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షతన గతనెలలో 31న జరిగినపరిషత్ సమావేశంలో పరిషత్ సభ్యుడు శ్రీ పి. నారాయణరావు మృతికి సంతాపం తెలుపుతూ సభ్యులు సానుభూతిని వెల్లడిస్తూ రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు.

తర్వాత అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి కొత్త సభ్యుడు యేదుల రామచంద్రారెడ్డికి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కొత్త సభ్యుడు నాన్ బ్లాక్ పంచాయతి సమితికి చెందిన వ్యక్తి.

కేంద్ర ప్రభుత్వం సహకార పద్ధతులలో చక్కెరమిల్లులను నెలకొల్పుకొనుటకు గ్రాంటు లైసెన్సులను తయారుచేసిందని అధ్యక్షులు సభలో వెల్లడించారు మానవపాడు సమీపాన రాజోలిబండ మళ్ళింపు కాలువ ఆయకట్టు క్రిందవున్న 5 వేల యకరాలను చెరుకు ఉత్పత్తి చేయడానికి, ఫ్యాక్టరీ నిర్మాణానికి అందుబాటులో వున్నది. యీ పరిశ్రమ యేర్పాటు చేయడానికి 25 లక్షల రూపాయలు ప్రజల నుంచి షేరు ధనం వసూలు చేయవలసివున్నదని ఆ దిపూర్తి అయిన మీదటఫ్యాక్టరీనిమానవనాడురైల్వేస్టేషన్ సమీపంలో రాజోలిబండనీటివనరులవద్దకంక్రిందనిర్మించడానికిపరిషత్తు పూనుకొంటుందని ఆయన వివరించారు.

తెలంగాణాలో అనంతర సంరక్షక కేంద్రాల విషయం ప్రస్తావించి మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్నింటిని నెలకొల్పే పక్షంలో సాగే పడుపు వృత్తి వ్యాపారం నిరోధించడానికి వీలేర్పడగలదని సలహా యిచ్చినట్లు అధ్యక్షులు సభికులకు తెలిపారు. ఆహార ఉత్పత్తి విషయంలో యీ జిల్లా ద్వితీయ స్థానమాక్రమించిందని ప్రభుత్వం రూ. 10 వేలు సమాజ్ అవార్డు యివ్వడానికి ముందు కొచ్చిందని దానిలో ఉద్యానవనం నిర్మించబడుతుందని 1958-59లో రాబడి పంట తృప్తికరంగా పండిందని ఆయన సభికులకు చెప్పారు.

తర్వాత సమావేశంలో పరిషత్ నిర్వహించిన ప్రణాళికా పథకాలలో సాధించిన అభివృద్ధిని అమూలాగ్రంగా అధ్యక్షులు సమీక్షించిన తర్వాత 1960-61 1961-62 సంవత్సరాలకు చెందిన పరిషత్ బడ్జెట్లను (అంచనాలను) సభ్యులు ఆమోదించారు.

ఆనంతరం, రాయలసీమ తెలంగాణా ప్రాంతాలలోని జిల్లా పరిషత్తులకు లభిస్తున్న వార్షిక సబ్సిడీ రూ.8 వేలు గురించి చర్చలు జరిగాయి.

జిల్లా పరిషత్తు భవననిర్మాణానికి రూ. 2 లక్షలు ఋణం కోరవలసియున్నదని అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి వ్యక్తంచేశారు. ఆఖరున ఉన్నత విద్యా సంస్థలకు భవనాలను కట్టడానికి రూ. 58 వేలు సమావేశంలో సభ్యులు మంజూరు చేశారు.

### బడ్జెట్ ప్రతిపాదనలు

సమావేశంలో పరిషత్ కార్యదర్శి అందచేసిన 1961-62 బడ్జెట్ అంచనాలలో పరిషత్ ప్రారంభ నిల్వ 5 లక్షల పదమూడువేల 69 రూపాయలని, రూ ఒక లక్ష 72 వేలు స్థానిక సెస్సు మూలముగా ఆదాయంలభించే సూచనలున్నాయని 3 వేలు చిల్లర బాపత్ రివెన్యూ మొత్తాలు రూపంలోను (ఉద్యోగులకై దరఖాస్తులు పెట్టుకొన్న వారినుంచి రుసుంగా వసూలు చేసిన డబ్బు) ఆదాయం లభించగలదని పేర్కొన బడింది. రూ. 55 వేల 5వందల చిల్లర అమాంబాపతు (చిల్లర ఖర్చుల నిమిత్తం రోడ్లువగైరా) గ్రాంటు ప్రభుత్వం నుంచి లభించగలదని గతంలో ప్రభుత్వం రవాణా సదుపాయాల పద్దుల క్రింద లక్షా 35 వేలు రూపాయలు యిచ్చిందని దానిని యీ సంవత్సరపు ఖాతాకు జమచేయబడుతుందని కార్యదర్శి బడ్జెట్ ప్రతిపాదనలలో పేర్కొన్నారు. ఇంకా వివిధ పద్దుల క్రింద ఆదాయం లభించే అవకాశాలను చూపిస్తూ వాటిని ఆయా పనులకు కేటాయిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## శ్రీ ఆచంట జానకిరాం ప్రసంగం

థియ సాఫికల్ సొసైటీ స్థానిక లాడ్జిలో యీనెల 10వ తేదీ సాయంత్రము శ్రీ ఆచంట జానకిరాం జీవిత లక్ష్యములు - స్నేహము సౌందర్యం అనే అంశములపై ప్రసంగిస్తారు.

## అమ్మకము

దిగువ నుదాహరించిన 4 తూనికమిషనులకు యథాతథమైన పద్ధతి మీద షక్కర్‌నగర్ లోని మా ఫ్యాక్టరీలో అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

| క్రమ సంఖ్య | పేరు | సప్లయర్స్ పేరు |
|---|---|---|
| (1) | ఆటోసెల్ఫ్- కన్‌టెయిన్ట్ హెవీ డ్యూటీ టాలీబ్రిడ్జి 425 మణుగుల × 5 శ్రేణులు లేక 15 టన్నులు. | టి. ఇ. థామ్‌సన్ & కంపెని కలకత్తా. |
| (2) | కార్ట్ బ్రిడ్జి 7 టన్నులు (థాంక్) | భారత్ వేయింగ్ స్కేల్, హౌరా, |
| (3) | వెమిషన్ 28 మణుగులు లేక (టన్ను) | లాయడ్స్ ఇంజనీరింగ్ వర్క్సు హౌరా. |
| (4) | ఎవెరిస్ కార్ట్ బ్రిడ్జి 186 మణుగులు శక్తి 1127 సి. సైప్. | ఎవెరి కంపెని. |

పెండరు పంపించదలచేవారు దరఖాస్తులు పంపించుటకు ముందు మా ఫ్యాక్టరీలో మిషనుల తనిఖీ చేసుకోవచ్చును. కోరబడిన డిపాజిట్ పైకము రు. 200/- నగదులోగాని లేక "గుడ్ ఫర్ పేమెంట్" అని నర్టిపై చేసిన చెక్కులనుగాని పెండరు వెంట జతపరుచవలెను. పెండర్లు 16-2-1961 వరకు దిగువవారికి అందునట్లు పంపవలెను. ఏ కారణము చూపక పెండరు అంగీకరించుట లేక నిరాకరించుటకు మేము హక్కుగలిగి యున్నాము.

భతేమైదాన్ రోడ్, హైదరాబాద్. } సేల్స్ & పర్చేజ్ ఆఫీసర్ నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

సందర్శించండి!

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

నేడు స్త్రీల రోజు

స్త్రీలకు మాత్రమే ప్రవేశముగలదు.

భారతీయ కళాకేంద్రం సమర్పించుచున్న

షాస్ - ఇ - పౌధ్

కథక్ నృత్యము, నవాబ్ వాజిద్ అలీషా పరిపాలనా కాలపు వైభవాన్ని తెలిపే అత్యద్భుత కథక్ నృత్యములు ఇంప

# 14 వ ప్రపంచ ఆరోగ్య పరిషత్తు

సమావేశానికి భారత ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ ఫిబ్ర 8

ఫిబ్రవరి 7 నుంచి న్యూఢిల్లీలో సమావేశం అవుతున్న 14 వ ప్రపంచ ఆరోగ్య పరిషత్తు సమావేశానికి హాజరయే భారత ప్రతినిధివర్గంలో యీ క్రింది వారు ఉంటారు:— ప్రతినిధివర్గం నాయకుడు:— డాక్టరు ఎ.ఎల్. మొదలియారు, మద్రాసు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలరు.

ప్రతినిధులు:— శ్రీ బి. ఆర్. టాండన్, ఆరోగ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి; కల్నల్ వి శ్రీనివాసన్; ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు జనరలు.

ప్రత్యామ్నాయ ప్రతినిధులు:— ఆరోగ్య సర్వీసుల డిప్యూటీ డైరెక్టరు జనరలు డాక్టరు ఎమ్. ఎస్. భాథా; ఆరోగ్య సర్వీసుల డెప్యూటీ డైరెక్టరు జనరలు డాక్టరు ఎస్. జుంగల్వాలా, భారతీయ వైద్యపరిశోధనా మండలి డైరెక్టరు డాక్టరు సి. జి. పండిట్; టి.బి. నిలహారాదారు డాక్టరు పి.వి. రెడ్డిమిన్, కేంద్ర ఆరోగ్య సర్వీసుల విభాగం డైరెక్టరు డాక్టరు టి. ఆర్. తివారీ.

ప్రధాన మంత్రి విజ్ఞాన భవనంలో ఫిబ్రవరి 7 వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశాన్ని ప్రారంభించారు. ఒక ఆసియా దేశంలో ప్రపంచ ఆరోగ్య పరిషత్తు సమావేశం కావడం ఇదే ప్రథమం. సుమారు 110 సభ్యదేశాలకు ఇతర సంస్థలకు చెందిన 85 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం సుమారు మూడు వారాలపాటు సాగుతుంది.

స్థూలముగావిధానాలనునిర్ణయించి, కార్యక్రమాలను బడ్జెటును రూపొందించి, అవసరమైన అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనలను ఆమోదించడానికి అసెంబ్లీ యీ వార్షిక సమావేశాలు జరుపుతూ ఉంటుంది భారత ప్రభుత్వం యీ సందర్భంలో ఒక ఆరోగ్యప్రగతి ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలూ, 22 దేశాలు యీ ప్రదర్శనములో పాల్గొంటున్నాయి. ఉప రాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ నేషనల్ మ్యూజియం భవనములో ఫిబ్రవరి 10 వ తేదీ సాయంత్రము 5—5 గంటలకు ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

## చేనేత వారోత్సవాలు

నారాయణగూడాలో

హైదరాబాద్, ఫిబ్రవరి 8

అఖిల భారత చేనేత వారోత్సవాల సందర్భంలో యిక్కడ నారాయణగూడాలోని "వీవర్స్ వర్క్స్" లో యీ నెల 5 నుంచి హైదరాబాదు చేనేత పారిశ్రామిక కేంద్ర సహకార సంస్థ యాజమాన్యాన జరుగుతున్న కార్యక్రమాలను రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య ప్రారంభించారు. ఉత్సవాల ప్రారంభోత్సవ సభకు రాష్ట్రసహకార, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. రాష్ట్ర లఘు పరిశ్రమల శాఖ మంత్రి సత్యమణి, ఉత్సవాలలో ఏర్పాటు చేయబడ్డ పిల్లల భరతనాట్య ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత నిర్వహించబడ్డ సాంస్కృతిక ప్రదర్శనాలలో పాల్గొన్న బాల, యువకళాకారులలో కుమారి శీల ఉత్తమ గాయకురాలుగా పేరు తెచ్చుకొన్నది. శ్రీగిరిరాజ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

## మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ వజ్రోత్సవసభ

మహబూబ్ నగర్, ఫిబ్ర 8

స్థానిక కాంగ్రెసు సంఘాల యాజమాన్యాన నిన్న అఖిలభారత కాంగ్రెసు వజ్రోత్సవం జరిగింది. ఉదయం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జండా ప్రతిష్ఠ ఊరేగింపుబహిరంగసభజరిగినవి


## ప్రకటన

హైదరాబాదు సిటీసివిల్ కోర్టు III అసిస్టెంటు జడ్జిగారికోర్టులో

O. S. No. 286/1960 and I. A. No. 1289/1960.

వాది:- ఉప్పల రామమనెమ్మ

ప్రతివాది:- జి. మానికులాలు వగైరా.

2. ప్రతివాది కటారపుసత్తయ్య సా॥ ఘానిగుండెబజారు సికింద్రాబాదు.

పై దావాలో వ పిటిషనులో పదవ 2 వ ప్రతివాది పై కోర్టు వారి యెదుట ది 24-2-1961 పగలు 11 గంటలకు హాజరు కావలయును. లేనియెడల దావా వ పిటిషను ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు

వి. వి. గుప్త

వాదితరపు అడ్వొకేట్


కార్యవరి సం॥ మాఘ బ॥ అష్టమి
ఉ. 9-50 విశాఖ ఉ. 10-38
మ.వ. 2-30 మొ: 4-8 వరకు
(శాలివాహన శకము: 20-11-1882)
9-2-1961 గురువారము.

"మే లనుభవించుఁ జుట్టము
లాలోకింపఁగఁ గుజనుఁ డదియు నృశంసా
శీలమ మంచి కుడుచునతఁ డే
లోకంబునకుఁ బ్రేమ యెఁగ సుఖించున్."

— భారతము (శాంతి)


# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 9

గురువారము


## ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశాలు

ప్రపంచ ఆరోగ్యసంస్థ పదునాలుగవ వార్షిక సమావేశాలు కొత్త ఢిల్లీలో జరుగుచున్నవి. భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ గారు యీ సభలను ప్రారంభించినారు ఈసారి సమావేశాలకు భారత ప్రతినిధివర్గనాయకులైన డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్ గారు అధ్యక్షులుగా యెన్నుకోబడినారు. భారతదేశీయులైన మేథావులలో లక్ష్మణ స్వామి మొదలియార్ గారు ప్రముఖులై యున్నారు. శ్రీ మొదలియార్ గారి అధ్యక్షతన యీ సమావేశాలు విజయవంతముగా జరిగి, ప్రపంచ ఆరోగ్యసమస్యల పరిష్కారానికి యితోధికమైన కృషి గావించుటకు కావలసిన పథకాలను రూపొందించి అమలు చేయుట జరుగగలదని ఆశించుచున్నాము.

ఐక్యరాజ్య సమితికి ఉపాంగములుగా నిర్మించబడి, కృషి జేయుచున్న సంస్థలలో ప్రపంచ ఆరోగ్యసంస్థ ముఖ్యమైనది. ఈ విధమైన సంస్థలలో ప్రపంచ ఆహారసంస్థ, ఆర్థిక అభివృద్ధిసంస్థ, వైజ్ఞానిక - సాంస్కృతిక సంస్థ మొదలైనవి పేర్కొనదగి యున్నవి. ఈ సంస్థలు గడచిన పదునాలుగు సంవత్సరాలలో ప్రశంసనీయమైన కృషి గావించినవి; విశేషించివెనుకబడిన దేశాల అభివృద్ధికి యీ సంస్థల ద్వారా జరిగిన నిర్మాణాత్మకమైన కృషి గణనీయమై యున్నది. ప్రపంచములోని జనాభాలో అత్యధిక భాగము మిక్కిలి వెనుకబడి యున్నది జీవితానికి అత్యంత ముఖ్య అవసరాలైన ఆహారము, ఆరోగ్యము, విద్య మొదలైన సదుపాయాలు లభించక అనేక కష్టాలకు గురియగుచున్న ప్రజలు ప్రపంచములో అసంఖ్యాకముగా ఉన్నారు. ఇటువంటి ప్రజల సర్వతోముఖాభివృద్ధి కొరకు కృషిచేయుట ప్రపంచ ఆరోగ్య సంస్థవంటి సంఘాల ముఖ్యోద్దేశమై యున్నది. ప్రపంచఆరోగ్య సంస్థ సమావేశాలకు ప్రారంభోత్సవము గావించుచు ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ వెనుకబడిన దేశాల అభివృద్ధికి కృషిజేయుటయే ప్రపంచ సమస్యల పరిష్కారానికి మార్గమని ఉద్ఘాటించినారు. ఈ దృక్పథముతో పరిశీలించినప్పుడు గడచిన పదునాలుగు సంవత్సరాల్లో ప్రపంచ ఆరోగ్యసంస్థ గావించిన కృషి సర్వవిధాల ప్రశంసనీయమై యున్నది.

భారతదేశానికి యీసంస్థతో మిక్కిలి సన్నిహిత సంబంధము కలదు. ఈ సంస్థ ప్రతినిధులు సుమారు డెబ్బదిమంది వరకు భారతదేశమున అమలు జరుగుచున్న ఆరోగ్యకార్యక్రమాలలో పనిజేయుచున్నారు. భారతీయ నిపుణులు చాలమంది యీ సంస్థలో పనిజేయుచున్నారు; వారు వెనుకబడిన దేశాలలో ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతినిధులుగా వివిధ కార్యక్రమాల నిర్వహణకు బాధ్యత వహించుచున్నారు. ప్రపంచములోని ఆరోగ్య సమస్యలను సమష్టిగా పరిష్కరించవలెనని భారత ప్రభుత్వము యొక్క అభిప్రాయమై యున్నది. ఇందుకు సర్వవిధాల సమర్థవంతమైన సాధనము ప్రపంచ ఆరోగ్యసంస్థ. అందుచేత మొట్టమొదటి సారిగా ప్రాచ్య ఖండములో సమావేశమగుచున్న యీ సభలకు ప్రత్యేక ప్రాధాన్యము గలదు.

గడచిన సంవత్సరాలలో యీ సంస్థ ద్వారా భారత దేశములో జరిగిన కృషిని గూర్చి యీ సందర్భమున ప్రస్తావించవలసి యుండును. భారతదేశములో క్షయ, మలేరియా, సుఖరోగాలు మొదలైన వ్యాధుల చికిత్సకు యీ సంస్థ నుండి గడచిన పన్నెండు సంవత్సరాలలో ప్రశంసనీయమైన సహాయ సహకారాలు లభించియున్నవి; పక్షవాతము, ప్లేగు, కలరా మొదలైన వ్యాధులను అరికట్టుటకు యీ సంస్థసహాయ మనదేశములో చర్యలు తీసికొనబడినవి; క్షయ నిరోధానికి భారీయెత్తున బి.సి.జి. కాల ఉద్యమము అమలుచేయబడినది. మలేరియా నిర్మూలన కార్యక్రమాలు పెద్ద యెత్తున విజయవంతముగా కొనసాగినవి; ప్రసూతి సదుపాయాలను, శిశువుల ఆరోగ్య సౌకర్యాలను కల్పించుటలో యీ ప్రపంచ ఆరోగ్యసంస్థనుండి భారత దేశానికి మంచి సహాయము లభించియున్నది. రేడియో ధార్మిక ప్రసారమునుండి రక్షణ కల్పించుటకు తగు యేర్పాటులను జేయుటకు గూడ యీ సంస్థ నిర్ణయించినది. ఈవిధముగా గడచిన సంవత్సరాలలో జరిగిన కృషి సర్వవిధాల అభినందనీయమై యున్నది. ఇకముందు యీసంస్థ కృషి యితోధికముగా అభివృద్ధిచెంది, ఆరోగ్యవంతమైన నూతన ప్రపంచ నిర్మాణములో ప్రముఖపాత్రను వహించగలదని విశ్వసించవచ్చును.

## గవర్నమెంట్ టీచర్ల సంఘం

భువనగిరిలో సమావేశం

హైదరాబాదు, ఫిబ్ర 8

ప్రభుత్వోపాధ్యాయుల రాష్ట్ర సంఘం యీ నెల 5 వ భువనగిరిలో సంస్థ నూతన అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగ్ అధ్యక్షతన సమావేశమై తక్కువ జీతం తీసుకొంటున్న ప్రవేశపరీక్ష యిచ్చిన ఉపాధ్యాయునికి తృతీయ ప్రణాళికా కాలంలో నూరు రూపాయలు వర్తమానం యివ్వాలని తీర్మానించారు.

రాష్ట్రంలోని ప్రాథమిక, ఉన్నత, కళాశాలా విద్యాసంస్థలలో పనిచేయుచున్న ఉపాధ్యాయవర్గానికి చెందిన వారు తమకందరికి సంబంధించిన సమస్యపట్ల శ్రద్ధతీసుకొని కృషిచేయాలని సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్ ప్రణాళికలను ఫలప్రదం చేయడానికి హృదయ పూర్వక సహకార మందచేయాలని ముఖ్యముగా నిర్బంధ ప్రాథమిక విద్య అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని ఉపాధ్యాయవర్గాన్ని విజ్ఞప్తిలో కోరారు. ఉపాధ్యాయుల విషయములో నాటి జిల్లా బోర్డులు వైఖరిని నేటి జిల్లా పరిషత్తులు, సమితులు అవలంబించకుండా అర్హత కలిగిన ఉపాధ్యాయుని గుర్తించి ప్రోత్సాహమివ్వాలని అభ్యర్థించారు.

వచ్చే ఏప్రిల్ మొదటి వారంలో రాష్ట్ర సంఘ వార్షికోత్సవం బోధన్ లో జరుపుటకు సమావేశంలో నిర్ణయము తీసుకోబడింది.

తర్వాత సమావేశంలో జీతాల స్కేళ్ళను గురించి తమ అభిప్రాయాన్ని తెలుపుతూ హైదరాబాదును ఏ తరగతి నగరంగా మార్చినపుడు తమ వద్దనుంచి వృత్తిపన్నునువసూలు చేయకుండవలసిందని సిటీ అలవెన్సులు అన్నీ యివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

# రాష్ట్రాలకు డాక్యుమెంటరీ చిత్రాల తయారీ

## సమాచార శాఖ డైరెక్టరుల సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ స్థానిక ప్రాముఖ్యం గల విషయాలపై రాష్ట్రప్రభుత్వాలకు డాక్యుమెంటరీ చిత్రాలు నిర్మించాలన్న ప్రతిపాదనను గురించి పరిశీలన జరుగుతోంది. రాష్ట్రాల సమాచార శాఖల డైరెక్టరుల సమావేశంలో కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. రామధ్యాని యీ విషయం తెలియజేశారు. ఆయన అధ్యక్షత క్రింద రెండు రోజుల పాటు యిక్కడ జరిగిన యీ సమావేశం 4 వ అఖరయింది.

కొత్త ఫిల్మ్ స్టుడియోలకు అవసరమైన విదేశ మారకద్రవ్య పరిస్థితి ప్రస్తుతం క్లిష్టంగావుందనీ, డాక్యుమెంటరీలు తీయడానికి గల అవకాశాన్ని గురించి పూర్తిగా పరిశీలించవలసి వుందనీ శ్రీ రామధ్యాని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించడానికి తోడు గేయ, నాటక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయాలని యీ సమావేశం సిఫార్సు చేసింది.

### రేడియో గ్రామీణ గోష్ఠులు

రేడియో గ్రామీణ గోష్ఠులు ప్రయోజనకరంగా వున్నాయని యీ సమావేశం అభిప్రాయపడింది. వీలైనన్ని ఎక్కువగ్రామాలకు దీనిని విస్తృతం చేయాలని సిఫార్సు చేసింది.

సాముదాయిక రేడియోసెట్ల నిర్వహణకు గాను ప్రత్యేక శాఖలు లేని రాష్ట్రాలలో అట్టి శాఖలను ఏర్పాటు చేయాలని యీ సమావేశం సూచించింది.

ప్రతి రాష్ట్రంలోనూ ఒక నాటక బృందాన్ని ఎంచుకోవాలనీ సాలుకు దాదాపు 100 ప్రదర్శన లిచ్చేందుకు దానితో ఒప్పందం కుదుర్చుకోవాలనీ వచ్చిన సూచనను యీ సమావేశం అంగీకరించింది. ఈ నాటక బృందాలైనందిన నిర్వహణ వ్యవహారాలలో రాష్ట్రాల ప్రతినిధులకు సంబంధం వుండాలని సూచించబడింది.

కేంద్రం పనిచేస్తున్నట్లుగా ప్రణాళికా ప్రచారానికి రాష్ట్రాలు కొన్ని స్వచ్ఛంద అనధికార సంక్షేమ సంస్థలను ఉపయోగించుకోవాలని యీ సమావేశం సూచించింది.

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ నిర్వహించిన ప్రచార సాధనాల నమూనాల సర్వేవల్ల ఉత్తమ సూచనలు వచ్చాయని యీ సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్రాలు కూడా ఇట్టి సర్వేలు నిర్వహించాలని సిఫార్సు చేయబడింది.

వెనుకబడిన ప్రాంతాలలోనూ, ఆదివాసి ప్రాంతాలలోనూ ఇతోధికంగా ప్రణాళికా ప్రచారం నిర్వహించాలనీ, ఇందుకుగాను ఆ ప్రాంతాల ప్రత్యేకావసరాలను గురించి పరిశీలన జరగాలనీ కూడా సూచించబడింది.

### ప్రదర్శన శాఖలు

ప్రతి రాష్ట్రంలోనూ ఒక కేంద్ర ప్రదర్శన శాఖ వుండాలనీ, ప్రదర్శనలు ఏర్పాటు చేయడంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య యితోధిక సహకారం వుండాలనీ సూచించారు.

రాష్ట్రాలలో అమలుజరిగే పథకాలకు సంబంధించిన ఫొటోలు తీసి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు లైబ్రరీ ఏర్పాటు చేసేందుకుగాను పంపాలని రాష్ట్రాల సమాచారశాఖ డైరెక్టరులకు సిలహా ఇవ్వబడింది

"ప్రణాళికకు సహాయం, స్వయం సహాయమే" అన్న ఉద్యమం ప్రగతిని కూడా యీ సమావేశం చర్చించింది.

సమావేశానంతరం, రాష్ట్రాల సమాచారశాఖ డైరెక్టరులు కేంద్ర సమాచార, రేడియో శాఖమంత్రి, డాక్టర్ బి. వి. కేస్కర్‌ను కలుసుకొని తృతీయ ప్రణాళికా కాలంలో ప్రచార రంగంలో ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలను గురించి చర్చలు జరిపారు.

## జిల్లాయాదవసంఘ నిర్ణయాలు

కార్యకర్తల మార్పు

వరంగల్, ఫిబ్రవరి 8

గత నెల 27వ తేది సాయంకాలం కార్యకర్తలు మరియు కార్యవర్గ సభ్యుల సమావేశము శ్రీ యుత ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘాధ్యక్షులైన శ్రీ పోలం వీరయ్య యాదవు హైదరాబాదు రాష్ట్ర యాదవ మహాజన సమాజ ప్రధాన కార్యదర్శి జి. మల్లయ్య యాదవగారల సమక్షమున పైనుదహరించిన సమావేశము వరంగల్ జిల్లా యాదవసమాజ అధ్యక్షులు శ్రీయుత ఎస్. కొమురయ్య యాదవు అధ్యక్షతన సమావేశమై శ్రీవారల అనుమతిపై సమాజము యొక్క కార్యకలాపములగూర్చి చర్చ జరిపినందున కొన్ని కారణములచే ప్రధాన కార్యదర్శియగు కొడారి భూమయ్య యాదవు మరియు కోశాధ్యక్షులైన శ్రీ సంగ అప్పయ్య యాదవగారలు తమ తమ పదవులను విరమించుకొనుచు రాజీనామాపత్రములను సమర్పించుకొనిరి. అందులకు సభికులెల్లరు అంగీకరించిరి. ఇంత క్రమంలో ఉపాధ్యక్షుల స్థానము ఖాళీగానున్నందున అహూతులు మరియు సభికులెల్లరు శ్రీయుత యెల్లలో యివ వెంకట నారాయణ యాదవు బి. ఇ డి. గారిని ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనైనది. ప్రధాన కార్యదర్శి స్థానములో శ్రీయుత సంగం రెడ్డి సత్యనారాయణ యాదవు బి.ఏ మరియు కోశాధ్యక్షుని స్థానములో శ్రీయుత కాసాని వెంకట్ యాదవుగారలు ఏకగ్రీవముగా ఎన్నికైనారు. సహాయ కార్యదర్శియగు శ్రీ గోస్కుల నరసయ్య పంతులు యాదవు తమపూర్వపు స్థానములోనే నిష్కలంకముగా నియమితులైయుండిరి. మాఘులనంతరం 19:1 మే మాసములో వరంగల్ జిల్లా యాదవ మహాజనసభ జరుపుటకు నిశ్చయింపబడెను తదనంతరం ఈ సమావేశము ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ యాదవు అభినందనములచే విజయవంతముగా ముగింపబడెను.

## సోషల్ సర్వీస్ స్కూల్ వార్షికోత్సవం

హిమాయత్ నగర్

హైదరాబాద్, ఫిబ్రవరి 8

హిమాయత్ నగర్ లో సోషల్ సర్వీస్ ప్రాథమిక పాఠశాలలో యీ నెల 6వ తేదీ సాయంత్రం శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతన సంస్థ వార్షిక సమావేశము జరిగింది.

సభలో దత్తానగర్ హరిజన బస్తీ వాసుల సౌకర్యార్థం శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ 8 వందల రూపాయలు విలువగల పెండ్లి పరికరాలను సంస్థ పాలక వర్గానికి విరాళముగా యిచ్చారు. ఆయన తర్వాత సభలో మాట్లాడుతూ యిలా అన్నారు: హరిజనబస్తీ ప్రాంతీయులకై యింతవరకు తోడ్పడినట్లుగానే యికముందుకూడ సాయపడగలమని హామీ యిచ్చారు.

సభాధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ దాత యొక్క ఉదారశీలమును పేర్కొంటూ ఆయనను అభినందించారు శ్రీ నాయక్ యీసంస్థకు అధ్యక్షులుగా వుండి చేసిన సేవను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. సుదర్శనాచారి వివరించి ఇంకా వివిధ సంస్థలతో ఇలాంటి సంబంధాలే పెట్టుకొని వున్నారని పేర్కొంటూ అందరికి అందుబాటులో వుండేవ్యక్తి అని అన్నారు.

## శ్రీహరిదాస్ భజనమండలి

ఉస్మాన్ షాహి ప్రాంతములో

హైదరాబాదు, ఫిబ్రవరి 8

స్థానిక ఉస్మాన్ షాహి ప్రాంతానికి చెందిన యువకులు యిటీవల సమావేశమై తమ వాడలో పాంథిక సాంస్కృతికాభ్యున్నతికై కృషి చేయనిశ్చయిస్తూ యీ సందర్భములో శ్రీ హరిదాస్ భజనమండలి నేర్పాటు చేయుటకు తీర్మానించారు.

తర్వాత శ్రీ జి. గంగాధర్ అధ్యక్షతన మండలి కార్యవర్గ మేర్పడింది. సంస్థకు యీక్రింది వారు ఉపాధ్యక్షులు ఖదంత్ అలీ మాస్టర్, కార్యదర్శి శ్రీ సత్యనారాయణ, కోశాధికారి శ్రీ కె కృష్ణ కార్యవర్గానికి ఎన్నికైనారు 11 మంది సభ్యులుగా నియమితులైనారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రత్యేక వ్యాసం:

# సమాజాభివృద్ధి రంగంలో ఆరోగ్య కార్యక్రమాలు

[కల్నల్ బర్కత్ నారాయణ్]

(కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వ శాఖలో ఆరోగ్య శాఖ సలహాదారు.)

సమాజ ప్రజల పూర్తి భాగస్వామ్యంతో సమాజపు ఆర్థిక, సాంఘిక ప్రగతి సాధించడానికి తగు పరిస్థితులు కల్పించడమే సమాజాభివృద్ధి కార్యక్రమం లక్ష్యం అని నిర్వచనం. సమాజాభివృద్ధి కృషిలో ఆరోగ్య కార్యక్రమాలు అంతర్భాగం. వ్యాధి నివారణకూ, వ్యాధుల చికిత్సకూ సౌకర్యాలు కల్పించడమే ఆరోగ్య కార్యక్రమాల ఉద్దేశం

ఇందుకుగాను, ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులోనూ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ, మూడు ఉపకేంద్రాలనూ నెలకొల్పాలని నిర్ణయించబడింది. పాలనా సౌకర్యార్థం దేశాన్ని 5 వేల బ్లాకులుగా విభజించారు. ఒక్కొక్క బ్లాకులో మొత్తం దాదాపు 66 వేల జనాభాగల దాదాపు 100 గ్రామాలున్నాయి. 1963 నాటికి దేశమంతటా యీ బ్లాకులు ఏర్పడతాయి.

మామూలుగా ఆయా ప్రాంతాలలో వుండే ఆసుపత్రి సౌకర్యాలకు తోడు, ప్రతి బ్లాకులోనూ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమూ, మూడు ఉపకేంద్రాలూ వుంటాయి. ప్రస్తుతం దేశంలో దాదాపు మూడువేల బ్లాకులేర్పడ్డాయి. వాటివల్ల దాదాపు 8 79,649 గ్రామాలలో నివసించే 1,923 లక్షల జనాభాకు ప్రయోజనాలు కలుగుతున్నాయి. దాదాపు 25 8) గ్రామాలలో నివసించే ప్రతి 25 వేల మంది జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ మూడు ఉపకేంద్రాలనూ నెలకొల్పడమే పంచవర్ష ప్రణాళికల అంతిమ లక్ష్యమని చెప్పవచ్చును.

బ్లాకులను ప్రథమదశ బ్లాకులు గానూ, ద్వితీయ దశ బ్లాకులుగానూ విభజించారు. ఒక్కొక్క దశలో అయిదేసి సంవత్సరాలపాటు కార్యక్రమాలు అమలు జరుపుతారు. కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ సాలీనా ఏప్రిల్ 1 వ తేదీన, అక్టోబరు 2 వ తేదీన యీ బ్లాకులకు సొమ్ము కేటాయిస్తుంది. ప్రథమ దశ బ్లాకులలో ఒక సంవత్సరంపాటు "పూర్వవిస్తరణ" కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

ఈ సంవత్సరంలోనూ వైద్య శాఖాధికారులు త్వరితంగా ఆ ప్రాంతంలో ఆరోగ్య కార్యక్రమాలు సర్వే జరిపి సమస్యలను పరిశీలిస్తారు. సిబ్బంది అవసరాలను లెక్కించి, శిక్షణ కార్యక్రమాలను రూపొందిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల స్థాపనకు తగు ఏర్పాట్లు చేస్తారు. సమాజాభివృద్ధి ప్రాంతంలో ఆరోగ్య కార్యక్రమాలు రాష్ట్రపు మొత్తం ఆరోగ్య కార్యక్రమంలో అంతర్భాగం కావాలి. ఈ కార్యక్రమం త్వరితగతిని విస్తృతి చెందుతున్నందుచే రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సీనియర్ ఆరోగ్య శాఖాధికారిని పూర్తికాలికంగా యీ కార్యక్రమం నిర్వహణకు నియోగించాయి. ఈ కార్యక్రమం సమర్థంగా అమలు జరగాలంటే, జిల్లాస్థాయిలో ఒక అధికారి వుండడం అవసరం.

### స్థల నిర్ణయం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఒక అనువైన చోట స్థాపించాలి. అది బ్లాకు కేంద్రమే కానక్కర లేదు. జిల్లా ఆరోగ్యశాఖాధికారులతో సంప్రదించి బ్లాకు అభివృద్ధి సమితి (పంచాయతీ రాజ్యం ఇంకా ఏర్పడనిచోట్ల) యీ కేంద్రాలకు స్థలం నిర్ణయిస్తుంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలం నిర్ణయించేటప్పుడు క్రింది విషయాలు దృష్టిలో వుంచుకోవాలి.

1. ఆ ప్రాంతపు ఆరోగ్యావసరాలు. 2. భూమి రూపంలో అయితేనేం, సొమ్మురూపంలో అయితేనేం ప్రజల నుంచి అందే విరాళం. 3. రోడ్డు, తంతి తపాలా సౌకర్యాలు. 4. తగు సాధన సామగ్రి, నిపుణులూ గల పెద్ద ఆసుపత్రులు దగ్గరలో ఉండడం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నమూనా సామాన్యమైనదిగా వుండాలి. అత్యవసర పరిస్థితుల నిమిత్తం ఆ కేంద్రంలో కనీసం ఆరు మంచాలుండాలి. వైద్య సిబ్బందికి వసతి సౌకర్యం కల్పించాలి.

ఈ కేంద్రాలలో రోగులకు చికిత్స చేయడమేగాక, వైద్య సిబ్బంది ఉపకేంద్రాలకూ, పరిసర గ్రామాలకూ వెళ్ళి ఆరోగ్య సూత్రాలు ప్రచారము చేసి వ్యాధుల నివారణకు తోడ్పడుతారు.

ఈ కేంద్రంలో ప్రసూతి చికిత్సకు కూడా సౌకర్యాలుంటాయి. కుటుంబ నియంత్రణను గురించి సలహాలివ్వబడుతాయి. స్వల్పదాయ కుటుంబాలకు ఉచితంగా పంపిణీచేసే నిమిత్తం యీ కేంద్రాలకు అవసరమైన గర్భనిరోధక సాధనాలు సరఫరా చేయబడతాయి. ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కార్యక్రమాల పాఠ్యక్రమంలో కుటుంబనియంత్రణ విషయాన్నికూడా చేర్చారు.

పాఠశాలా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. నిజానికి యీ కార్యక్రమం క్రింద పాఠశాలను కమ్యూనిటీ కేంద్రంగా అభివృద్ధిచేయాలి.

పరిసర పారిశుద్ధ్య రక్షణకూ, అంటువ్యాధుల నివారణకూ కూడా యీ కేంద్రాలద్వారా కృషి జరుగుతుంది.

వీటికితోడు, అఖిల భారత ప్రాథమిక పథకపై కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రారంభించిన మలేరియా నివారణ బోదవ్యాధినివారణ క్షయవ్యాధి నివారణ మొదలైన కార్యక్రమాలు కూడా యీ బ్లాకులలో అమలుజరుగుతాయి.

ఉపకేంద్రాలూ వుంటాయి, ప్రస్తుతం దేశంలో దాదాపు మూడువేల బ్లాకులేర్పడ్డాయి. వాటివల్ల దాదాపు 8 79,649 గ్రామాలలో నివసించే 1,923 లక్షల జనాభాకు ప్రయోజనాలు కలుగుతున్నాయి. దాదాపు 25 8) గ్రామాలలో నివసించే ప్రతి 25 వేల మంది జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ మూడు ఉపకేంద్రాలనూ నెలకొల్పడమే పంచవర్ష ప్రణాళికల అంతిమ లక్ష్యమని చెప్పవచ్చును.

బ్లాకులను ప్రథమదశ బ్లాకులుగానూ, ద్వితీయ దశ బ్లాకులుగానూ విభజించారు. ఒక్కొక్క దశలో అయిదేసి సంవత్సరాలపాటు కార్యక్రమాలు అమలు జరుపుతారు. కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ సాలీనా ఏప్రిల్ 1 వ తేదీన, అక్టోబరు 2 వ తేదీన యీ బ్లాకులకు సొమ్ము కేటాయిస్తుంది. ప్రథమ దశ బ్లాకులలో ఒక సంవత్సరంపాటు "పూర్వవిస్తరణ" కార్యక్రమాలు అమలు జరుగుతాయి.

ఈ సంవత్సరంలోనూ వైద్య శాఖాధికారులు త్వరితంగా ఆ ప్రాంతంలో ఆరోగ్య కార్యక్రమాలు సర్వే జరిపి సమస్యలను పరిశీలిస్తారు. సిబ్బంది అవసరాలను లెక్కించి, శిక్షణ కార్యక్రమాలను రూపొందిస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల స్థాపనకు తగు ఏర్పాట్లు చేస్తారు. సమాజాభివృద్ధి ప్రాంతంలో ఆరోగ్య కార్యక్రమాలు రాష్ట్రపు మొత్తం ఆరోగ్య కార్యక్రమంలో అంతర్భాగం కావాలి. ఈ కార్యక్రమం త్వరితగతిని విస్తృతి చెందుతున్నందుచే రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సీనియర్ ఆరోగ్య శాఖాధికారిని పూర్తికాలికంగా యీ కార్యక్రమం నిర్వహణకు నియోగించాయి. ఈ కార్యక్రమం సమర్థంగా అమలు జరగాలంటే, జిల్లాస్థాయిలో ఒక అధికారి వుండడం అవసరం.

### స్థల నిర్ణయం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఒక అనువైన చోట స్థాపించాలి. అది బ్లాకు కేంద్రమే కానక్కర లేదు. జిల్లా ఆరోగ్యశాఖాధికారులతో సంప్రదించి బ్లాకు అభివృద్ధి సమితి (పంచాయతీ రాజ్యం ఇంకా ఏర్పడనిచోట్ల) యీ కేంద్రాలకు స్థలం నిర్ణయిస్తుంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలం నిర్ణయించేటప్పుడు క్రింది విషయాలు దృష్టిలో వుంచుకోవాలి.

1. ఆ ప్రాంతపు ఆరోగ్యావసరాలు. 2. భూమి రూపంలో అయితేనేం, స

8 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 5-45, 9-30.
మ 8. యు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
హనుమాన్ - రాయ్‌చూర్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix.)

నేడు
మ॥ 2-30 గంటలకు
మ్యాటినీలు
పక్కింటి అమ్మాయి
(తెలుగు)
శా: అంజలి, రేలంగి, వగైరా.
కమల్
హైద్రాబాద్.
(Nima)

నేడే చూడండి!
ఎ. వి. ఎమ్స్
బింద్యా
ప్రభాత్
హైదరాబాద్
ఆటలు: 3-0, 6-15, 9-30
అలంకార్
సికింద్రాబాద్
6-15, 9-30.
—కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల
[Bahar.]

17 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్స్ వారి
కనకదుర్గ పూజా మహిమ
రీగల్ టాకీస్ - ఖైరతాబాద్
ఆటలు: 6-00, 9-30.
2 వ వారము: భవానీ టాకీస్ - భువనగిరి.
4 వ వారము ప్రభాత్ కృష్ణా తీరందాజ్
నిజామాబాద్. సూర్యాపేట్. సిర్పూర్.
—పూర్ణా పిక్చర్స్.

10 వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి
వెలుగునీడలు
(తెలుగు)

శా॥ నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.
దీపక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్
ఆటలు: 6-00, మరియు 9-30 గం॥
(Nima) —నవయుగ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

పంచదీప్ చిత్రా వారి
ఆంచల్
నటీనటులు:
అశోక్‌కుమార్, నిరూపరాయ్, నందా, లలితా పవార్,
నిర్మాత, దర్శకుడు వసంత్ జోగ్లేకర్
మ్యూజిక్: సి. రామచంద్ర
రాయల్ హైదరాబాదు. మనోహర్ సికింద్రాబాదు.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ ఆటలు: 6-30, 9-30 గం॥
మరియు విజయటాకీస్—లాతూర్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

విజ్ఞాన విషయాలు:

## పిల్లల్ని అల్లరి చేయనిచ్చే విద్యా విధానం

మనపిల్లలలో నూటికి 58 మంది వరకూ వారిదేహాలు ఆరోగ్యకరమైన పద్ధతులలో పెరగక పోవడము చేత శాశ్వతికముగా గాని, శాశ్వతంగా గాని, ఆరోగ్యానికి గురిఅయ్యే ప్రమాదం వుందని జర్మనీలోని శిశువైద్యనిపుణులు వివరించారు. ఈ విషయంసత్యమని జర్మన్ డాక్టర్లుమాత్రమే కాక యితర దేశాలలో కూడా, ముఖ్యముగా అమెరికాలో కూడా డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు. ఈ ప్రకటనలను గమనించిన తల్లిదండ్రులు వాటివల్ల ఎంతయినా అలజడి పొందుతున్నారు.

పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి జర్మను డాక్టర్లు రెండు కారణాలు చెబుతున్నారు. ఒకటి దినదిన ప్రవర్ధమానముగా ఎదిగే దేహాలకి కావలసినంత కసరత్తు, చలనం, వ్యాయామం లేకపోవడం, రెండవది వారి వయస్సుకి తగనటువంటి ముది అభిప్రాయాలు, లైంగికభావాలు,అలవాట్లు, ఆధ్యాత్మిక, సాంఘికభావాలు ఏర్పడడము.

నాగరిక దేశాలన్నింటిలోనూ పిల్లలు ఈ రెండు పరిణామాలకి గురి అవుతున్నారని వారి అభిప్రాయం. ఇటువంటి దుష్ఫలితాలకి పిల్లలు గురికాకుండా సరియైన సవ్యమయిన మార్గాలలో పిల్లలకి విద్యగరపడానికి జర్మనీలో కీల్"రేవుకి ఆగ్నేయంగా వున్న "ప్లాన్" నగరంలో ఒక కొత్త విద్యాసంస్థ ఏర్పాటు చేశారు. ఈసంస్థ నిర్వాహకులు కొత్తకొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. ఈ సంస్థలో చదువుకొనే విద్యార్థులకి నియమితముగా మాత్రమే కాక, వారి కిష్టమయినంత వ్యాయామం వుండాలని వారి అభిప్రాయం. ఆ నగరం పరిసరాలలో వున్న సరస్సు చుట్టూ ఉన్న ఆటవీప్రాంతంలో పిల్లలు పరుగులెత్తడానికి. గంతులు వేయడానికి, అల్లరిచేయడానికి వారికి గంటలకొద్దీ అవకాశాలు కలుగ చేయడం వారి పరిశ్రమ ఆశయం. ఆ ప్రాంతాలలో దొరికే పళ్ళుఫలాలు కోసుకురావడం, గుహలు, అడ్డుకట్టలుకట్టడం, కాల్వలు గోతులు తవ్వడం, మొదలయిన పనులు చేయడానికి వారికిబాహాటంగా వీలుంటుంది. అంతేకాదు చిన్న తనంలో పిల్లలుకనే కలలు, ఆనందించే భావాలు పూర్తిగా తమ సాయశక్తుల కొద్దీ వారు నిర్వహించడానికి వీలు కలుగచేస్తారు.

ఈ సంస్థ నిర్వహిస్తున్న శిశువైద్య నిపుణులు డాక్టర్ "స్టాయిట్స్‌ఛవ్" పిల్లలకి పరిమితిలేకుండా అల్లరి చేయాలని ఉంటుంది. పిల్లలకి చక్కని వ్యాయామం వారికి అయాసంవచ్చేవరకూ వారిని పరిగెత్త నివ్వడమే. అదే వారి ఈపరిణితులకి ఆరోగ్యంకలుగచేస్తుంది" అంటాడు. "అనాడే దేహానికి మనస్సుకి మధ్య సరిఅయిన సంబంధం ఏర్పడి దేహాభివృద్ధికీ మానసికాభివృద్ధికీ దోహదం కలుగుతుంది" అని అతని అభిప్రాయం.

పిల్లలలో వారి వయస్సుకి మించిన బుద్ధిభావాలు కలుగకుండా వారిని కాపాడడం కోసం ఈ విద్యా సంస్థలో తగినఏర్పాట్లు చేశారు. దుర్భావాలు కలుగచేసే హాస్యపు రచనలు, నాటికలు, ఫిల్ములుగాని, జూదములో అభిలాష కలుగచేసేరకం యంత్రాలు ఆటవస్తువులుగాని, లైంగిక భావాలకి దారితీసే రచనలు, ఫొటోలు మొదలయినవి వారికిలభ్యంకాకపోవడంచేత వారికట్టి భావాలు కలుగవు. వారి కక్కడ, వీటిస్థానే ఆకర్షకమైన ఆటలు, వ్యాయామం, చేపలుపట్టడం, నడక, యీత, స్వారీ, టేబిల్ టెన్నిస్ శీతాకాలంలో మంచుమీద జారడం మొదలయిన వ్యాసంగాలు ఏర్పాటు చేశారు.

ఫొటోలుతీసి, వాటిని దెవలపుచేసే లేబరేటరీ, యాంత్రిక కర్మాగారాలు మొదలయినవి యీ విద్యా సంస్థలో వున్నాయి. వైద్యసౌకర్యాల కోసం, ఎక్స్‌రే పరికరాలు, రేడియేషన్ పరికరం, మర్దనాలకి వీలయ్యే పరికరాలు ఉన్నాయి. ఆధునిక విధానాల ననుసరించి, బలవర్ధకమయిన ఆహారం క్రమపద్ధతిలో జీవితం, కావలసినంత విశ్రాంతి, నిద్ర ఉంటుంది. యీ విధమయిన జీవితంవల్ల బాలురు ఏ విధమయిన వ్యాధులకి గురికాకుండా బలముగా, దేహదార్ఢ్యంతోనూ, మానసిక ఆరోగ్యంతోనూ, పెరిగి పెద్దవారయి, జీవిత సంగ్రామంలో ధైర్యసాహసాలతో పాల్గొనగలరని వారి అభిప్రాయం.

## పిచ్చి కుదురుతుందా?

వంశపారంపర్యముగా వచ్చే వ్యాధులలో ఒకటయిన ఉన్మాదము, లేక పిచ్చి, కుదిరే వ్యాధి కాదని ఎన్నో శతాబ్దాలనుంచి ప్రజలుభావించేవారు. మన జీవితకాలంలోనే సంక్రమించిన వ్యాధులయితే వాటికి కారణాలు ఏవో గుర్తించి వాటి నివారణకు తగిన ఏర్పాట్లు కట్టుదిట్టముగా చేసుకోడానికి వీలవుతుంది. కాని వంశపారంపర్యముగా వచ్చే వ్యాధుల విషయములో అది సాధ్యంకాదని, అందుచేత అవి తుదిరే రోగాలు కావని, వైద్యశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతూ వచ్చేవారు అదికాక ఎలుకలు, చెవుల పిల్లలు, మొదలయిన జంతువులపై, పరియోగచర్యలు జరపడానికి వీలయినట్లు, వైద్యపరిశోధనకి మానవులపై పరియోగచర్యలు వీలులేక పోవటంవల్ల, ఎన్నో సమస్యలు పరిష్కారముకాకుండా వుండిపోయాయి కాని యీ మధ్య జీవరసాయన శాస్త్రంలో జరిగిన పరిశోధనల ఫలితముగా కనిపెట్టిన కొత్తపద్ధతులవల్ల, వంశపారంపర్యముగా వచ్చినవ్యాధులనివారణకి కూడా అవకాశాలుకనపడుతున్నాయి ఆరోగుల రక్తపరీక్షవల్ల దేహములోని అవయవాలలోనూ, జీవకణములలోనుకలిగే ఉపచయాపచయ క్రియల వల్ల వైద్యశాస్త్ర పరిశోధకులు వంశపారంపర్యముగా వచ్చే వ్యాధుల గురించి కూడా ముఖ్యమయిన కొన్ని విషయాలు కనిపెట్టగలుగుతున్నారు. ఈ మధ్యనే ఉత్తర జర్మనీలో వున్న హేంబర్గ్ నగరంలో జరిగిన వైద్య మహాసభలో బెర్లిన్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుడయిన డాక్టర్ ఫోగల్ యీ విషయాల గురించి ఒక ముఖ్యమయినవ్యాసం చదివాడు.

డాక్టర్ ఫోగల్ వంశపారంపర్యముగా వచ్చే వ్యాధుల కొన్నింటి గురించీ, ముఖ్యముగా ఉన్మాదము లేక పిచ్చిగురించీ, మేధాశక్తి తక్కువగా వుండే వారిగురించీ. ఈ వ్యాధులతోపాటు మూర్ఛతో బాధపడేవారి గురించీ, పరిశోధనలు జరిపాడు. మెదడుతో సంబంధించిన ఈ వ్యాధులకి కారణం, మెదడులో విషపదార్థములు ప్రవేశించడమేనని అతని సిద్ధాంతము. వంశపారంపర్యంగా వచ్చే ఒక ఉద్రిక్తత ఫలితముగా అటువంటివారి ప్రకృతిలోనూ జీవకణాలలోనూ, అసాధారణమయిన కొన్ని ఫలితాలు కల్గుతాయనీ, దీనివల్ల వారిలో దుష్ఫలితాలు కల్పించే కొన్ని పదార్థాలు ఉత్పత్తి అవుతాయనీ డాక్టర్ ఫోగల్ వాదం. ఈ పదార్థాలని జీవరసాయన శాస్త్రజ్ఞులు పరీక్షించగా, వాటికి మెదడుమీద చాలా ప్రభావం ఉన్నట్టు తేలింది.

మెదడు తక్కువఉన్న పిల్లలు, మామూలు పిల్లలకన్న నడక ఆలస్యముగా నేర్చుకోవడము, ఆలస్యముగా మాట్లాడడము మనకు తెలిసినదే. అట్టివారికి విద్యగరపడం కూడా కష్టమే. వారు ప్రశాంతంగా వుండి, ఏకాగ్రతతో పనిచేయలేరు అదికాక కొన్నిసార్లు ఏదో అశాంతితోనూ, కొన్నిసార్లుఏవిధమయిన భావోద్రిక్తత లేకుండా మత్తుగా ఉంటారు. పిల్లలు చలాకీగా ఆడుకునే ఊహాపూరితమైన ఆటలు ఆడుకోరు. పాఠశాలలలో ఒకటిరెండు సంవత్సరాల వరకూ, తెలివితేటలు ప్రదర్శించలేరు. ఏ విధమయిన భావాలూ వారిలో కలుగచేయవల్సిన మానసిక స్పందనము కల్గచేయలేవు అదికాక కృతనిశ్చయతతో పనిచేయలేరు. సాంఘిక పరిస్థితులకి అనుగుణంగా ప్రవర్తించడం అలవర్చుకోలేరు.

వంశపారంపర్యంగా వచ్చే దోషాల వల్ల మెదడు శక్తి తక్కువగల ఇటువంటి పిల్లలనీ, పిచ్చివారినీ, వారి వ్యాధులనుంచి విముక్తుల చేయగలమా? అన్నదే నేటిసమస్య. వారి వ్యాధులకిగల కారణం, తెల్సుకోడానికి అవకాశం నేటి పరిశోధనల ఫలితముగా కల్గిందికనుక వ్యాధి నిర్మూలనకి ప్రథమ సోపానం ఏర్పడిందనే చెప్పాలి. అంతేకాకుండా మెదడుని కల్మషపరిచే ఆ విషపదార్థాల దుష్ఫలితాలు తగ్గించడానికి తగిన పద్ధతిని కూడా కనిపెట్టారు. ఈ పద్ధతి ననుసరించి వంశపారంపర్యమయిన వ్యాధులుగల వారిపిల్లలని, చిన్నతనంనుంచీ, రక్తములో ప్రవేశించిన విషపదార్థాల ప్రాబల్యం తగ్గించడానికి తోడ్పడే నిర్ణీతమయిన ఆహార పదార్థాలు పెంచి పెద్దవారిని చేస్తారు. దీనివల్ల ఆ విషపదార్థాలు తొలగిపోయి, రక్తకణాలు పరిశుభ్రమయి, ప్రమాదకరమయిన పరిస్థితి కలుగకుండా కాపాడడానికి వీలవుతుందని నారాశిస్తున్నారు. ఈ కొత్తపద్ధతిననుసరించి చికిత్సజరిపిన కొన్ని కేసుల వివరాలు పరిశీలిస్తే యీ పద్ధతి చాలా లాభదాయకంగానూ,ప్రోత్సాహకరంగానూ కనపడుతోంది. ఇంతవరకూ మెదడు అభివృద్ధి తక్కువగా వున్న రోగులు ఈ పద్ధతివల్ల చాలా లాభం పొందారు. వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో జీవకణాలలో యీ విషపదార్థాలవల్ల పరివర్తనలు కల్గిన జబ్బులుకూడా చాలావరకు తగ్గవచ్చునని అనుకుంటున్నారు. ఈ పరిశోధనలవల్ల యింతవరకూ కుదరవనుకున్న రోగాలు కుదిరే అవకాశం కనపడుతున్నది.

"ఇంటా"

# బిహారునాయకుడుగా పండితరఘూ ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 8

బిహార్ రెవెన్యూమంత్రి శ్రీ పండిత బినోదానందరఘూ ఈఉదయము జరిగిన బిహార్ కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకుడుగా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

ప్రస్తుత తాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ దీవానారాయణసిన్హా శ్రీ రఘూ పేరు ప్రతిపాదించగా సహకారశాఖా మంత్రి శ్రీ జగత్ నారాయణలాల్ బలపరిచారు.

గతరాత్రి జరిగిన బిహార్ కాంగ్రెస్ శాసనసభాపార్టీలో ఓటింగ్ జరిగి ఆయాఅభ్యర్థుల బలాబలాలు తేల్చబడ్డాయి. ఆ వివరాలు తెలియ జరిచి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసంజీవరెడ్డి మంత్రి మండలి సీనియర్ సభ్యుడు శ్రీ దీనానారాయణసిన్హాను శ్రీ బినోదానంద రఘూ పేరు ప్రతిపాదించాల్సిందిగా కోరారు. గతరాత్రి ఓటింగ్ లో శ్రీ రఘూకు అధిక ఓట్లు లభించాయి.

ఈ ఎన్నిక ఫలితము ప్రకటించబడగానే బయట చేరి ఉన్న జనసమూహము బినోదానందజీ జిందాబాద్, భాయి భాయి ఏక్‌హో, కాంగ్రెసు జిందాబాద్, సంజీవరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేసి శ్రీరఘూను బలపరిచిన ప్రముఖులు బయటికి రాగానే ఎంతో ఉత్సాహంతో బుజాల మీదికెక్కించుకు మోశారు.

ఈ సమావేశము ప్రభుత్వ అతిథి గృహములో జరిగింది. శ్రీ రఘూ బైటికి రాగానే అశేషజనముఆయనను ముట్టవేసి కదలనివ్వనేలేదు. శ్రీ రఘూ వెంటనే కారులో తన ప్రత్యర్థిగా పోటీ చేసిన రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ఇంటికి పోయి ఆతనిని కలిసి ఆతని కుభాకాంక్షలు కోరారు. శ్రీ సిన్హా ఆయనను కౌగలించుకొని "నా ఓటమిని నేను మరిచే పోయాను" అన్నారు.

## కొత్త స్పుత్నిక్‌పై రష్యా మౌనం

మాస్కో, ఫిబ్రవరి 8

గత నాల్గుదినాలుగా భూమిచుట్టూ పరిభ్రమిస్తున్న తమ కొత్త ఉపగ్రహాన్ని గురించి రష్యా ఏమీ తెలుపడం లేదు. మాస్కో రేడియోనుండిప్రసారమయిన వార్తల్లో 1957 లో విడుదల చేయబడిన మొదటి స్పుత్నిక్‌కన్న యీ స్పుత్నిక్ 77 రెట్లు అధికముగా బరువు కలిగి ఉన్నట్లు చెప్పడము తప్ప మరేమీ జరుగలేదు.

ఆస్పుత్నిక్‌లో మానవుని మూలుగు వినిపించిందనీ బహుశా మానవుడుండి ఉండవచ్చుననీ పాశ్చాత్య రాజ్యాలు ఊహించడం జరుగుతున్నది.

## దీర్ఘాయువుకు కారణాలు

రచన: డా. జోసెఫ్ ద్వోరక్

ప్రాగ్ పౌరుల సగటు ఆయుఃప్రమాణం పురుషులకు 66 ఏళ్ళు, స్త్రీలకు 71 ఏళ్ళు అని యిటీవల జరిగిన ఒక పరిశీలనవల్ల తేలింది. మూడు దశాబ్దాల క్రితం అది 51, 55 మాత్రమే ఉండేది. అంటే యీ 30 ఏళ్ళలో సగటు ఆయుర్దాయం 15 నుండి 16 ఏళ్ళు పెరిగింది.

ఆయురారోగ్యాలు మానవుని కలకాలపు స్వప్నం. అదీ ఇటీవలే నిజమవుతున్నది మధ్య యుగాలలో మానవుని సగటు ఆయుర్దాయం 21 ఏళ్ళకు మించలేదు. 18వ శతాబ్దంలో కూడా అది 20 లేదా అప్పుయిఏళ్ళుండేది.

19వశతాబ్దంలో మాత్రమే అది 30 ఏళ్ళకు పెరిగింది.

వివిధదేశాలలో సాంఘిక ఆర్థికపరిస్థితులనుబట్టి మానవుని ఆయుర్దాయం పెరిగింది. స్వీడన్‌లో సగటుఆయుస్సు చెకోస్లావియాకియా కంటె ఒక శతాబ్దం ముందే 30 సంవత్సరాలైంది. అయితే చెకోస్లావాకియా కంటె ఒక శతాబ్దముందే 30 సంవత్సరాలైంది. అయితే చెకోస్లావాకియాలో సగటు ఆయుస్సు ఇటీవలి కాలంలో త్వరిత గతిని పెంపొందుతూంది.

జీవన ప్రమాణాల పెరుగుదల మానవుని ఆయుర్దాయం పెరుగుదలకు ముఖ్య కారణం. యుద్ధానికిపూర్వపు పరిస్థితులతో పోలిస్తే చెకోస్లావాకియాలో వేతనాలు 50 శాతం పెరిగాయి. 1956-60 దశలో వస్త్ర వాడకం 36 శాతం పెరిగింది. చెకోస్లావాకియాలో జీవన ప్రమాణాలు ప్రపంచంలో అత్యున్నతంగా వున్న తరగతికి చెందినవి. ఆరోగ్య సౌకర్యాలు కూడా ఒక ప్రధాన కారణమే. చెకోస్లావాకియాలో వైద్య సహాయం ఉచితం దేశంలో వైద్య సౌకర్యాలన్నీ ప్రభుత్వమే సమకూరుస్తుంది. డాక్టర్ల సంఖ్య పెరుగుతూంది. 1937లో ప్రతి 1218 మందికి ఒకడాక్టరు వుంటే 1957లో ప్రతి 589 మందికి ఒక డాక్టరు పోస్టున వున్నాడు. జబ్బుపడినవాడికి వాని వేతనాలలో 90 శాతం అలవెన్సుగా యివ్వబడుతుంది. ఈవిధంగా ఏడాది, రెండేళ్ల వరకూ యిస్తారు అప్పటికీ జబ్బు నయంకాకపోతే రోగికి పెన్షనుయిస్తారు. వైద్య చికిత్స పూర్తిగా ఉచితం. స్త్రీలకు ప్రసూతిసౌకర్యాలు కూడా ఉచితమే.

అదేవిధంగా సకల ఉద్యోగులకూ, పెన్షనర్లకూ, వారిపై ఆధారపడే వారికి జబ్బుగా వున్నంతకాలమూ వ్యాధినిరోధక, చికిత్సా సౌకర్యాలు-మందులతో సహా- కాలపరిమితి లేకుండా ఉచితంగా యివ్వబడతాయి.

యుద్ధానికిపూర్వం ఆరోగ్య స్థావర సౌకర్యాలు డబ్బున్నవాళ్ళకే లభ్యమయ్యేవి కాని యీనాడు దేశంలో ఆరోగ్య స్థావరాలు, సదనాలు ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో వున్నాయి.

సాంఘిక భద్రత ఆయుఃప్రమాణం పెరగడానికి తోడ్పడుతుంది. చెకోస్లావాకియాలో కార్మికులూ, రైతులందరికీ వృద్ధాప్యంలో లాభ సగటు వేతనాల్లో 90 శాతం పెన్షన్లుగా యివ్వబడుతుంది. వృద్ధాప్యంలో పోషణగూర్చి భయమూ, నిరుద్యోగ భయమూ లేకపోవడం దీర్ఘాయువుకు తోడ్పడుతుంది.

శిశు మరణాలను అరికట్టడానికి చెకోస్లావాకియా తీవ్రంగా ప్రయత్నిస్తూంది. ఈ నాడు పది కాన్పులలో తొమ్మిది ప్రసూతి ఆస్పత్రులలో జరుగుతున్నాయి. తుయ, కంఠనర్సి, కోరింతదగ్గు, గుర్రపు వాతం, స్ఫోటకం, బాలపక్షవాతం తదితర వ్యాధులకు గురికాకుండా పిల్లలకు టీకాలు వేయబడుతున్నాయి. 1937 లో ప్రతి వెయ్యి కానుపులలో 117 మంది శిశువులు మరణించేవారు, అలాంటిది 1958 లో 25.8 మంది మాత్రమే మరణించారు; యీసంఖ్య 1960 మొదటి తొమ్మిది మాసాలలో 18 కు తగ్గిపోయింది. ఇప్పటిది ప్రపంచమంతటిలోకి అతితక్కువ సంఖ్య. శిశుమరణాలలో చాలావరకు, శిశువులు గర్భంలోవున్నప్పుడు పెరుగుదలలో వచ్చిన లోపాల మూలంగా సంభవిస్తున్నవే. వీటికి కారణాలను వైద్య శాస్త్రం యింకా పూర్తిగా కనుగొనలేదు.

అకాల మరణాల నరికట్టడానికి వివిధ పరిశోధనా కేంద్రాలలో కృషి జరుగుతూంది 1948 తరవాత దేశములో 81 వైద్య పరిశోధనాసంస్థలు నెలకొల్పబడ్డాయి. చెకోస్లావాకియా శాస్త్రవిజ్ఞాన పరిషత్తుకుచెందిన వైద్య విద్యాశాఖలలో కూడా పరిశోధన జరుగుతూంది.

1948 నుంచీ ఆరోగ్య సౌకర్యాలకై ప్రభుత్వ ఖర్చులు క్రమంగా పెరుగుతున్నాయి. 1949 లో యీ ఖర్చు తలవళ్ళకింటికి 167 క్రౌన్లు అయి 1958 లో 889 క్రౌన్లకూ, 1959 లో 441 క్రౌన్లకూ (సుమారు 800రూపాయలు. ఒకక్రౌను రూ. 1.51 లకు సమానం) పెరిగింది.

ఆరోగ్య సౌకర్యాలు నూతన సాంఘిక ప్రాతిపదికలపై పెంపొందుతున్నాయి. గతంలో గ్రామిక ప్రజలనెవరూ చూసేవారు కారు. ఇప్పుడు వారి ఎట్టి చాలా శ్రద్ధ తీసుకోబడుతున్నది. 1988లో 16 పారిశ్రామిక సంస్థలు మాత్రమే ఆరోగ్యసౌకర్యాలు కల్పించేవి. అవి పురాతన ఫక్కీలో వుండేవి. ఈనాడు ప్రతిఫ్యాక్టరీ ఆధునిక వైద్య సౌకర్యాలను సమకూరుస్తున్నది. ఇప్పుడు దేశంలో వున్న వైద్యులలో నూటికి పది మంది ఫ్యాక్టరీలలో వుద్యోగం చేస్తున్నారు. ఆధునిక కర్మాగారాలలో కార్మికుల ఆరోగ్య రక్షణకు తగుఏర్పాట్లు చేయబడ్డాయి. పనిగంటలు తగ్గించబడుతూ, విశ్రాంతికాలంఎక్కువచేయబడుతూంది

వైచర్య లన్నిటివల్ల దీర్ఘాయువుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. చెకోస్లావాకియాలో సగటు ఆయుర్దాయం పెరగడం దానిఆరోగ్య సౌకర్యాలపరిణామాన్ని సూచిస్తున్నది.

## ఖాదీగ్రామపరిశ్రమల బోర్డు సమావేశం

ఉపసంఘనియామకం

హైదరాబాదు, ఫిబ్ర 8

రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు కార్యదర్శి సభ్యుడు శ్రీ టి. సాంబయ్య పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్, శ్రీ ఆర్. వి. రావులను, కేంద్రసంస్థచే గతంలో మంజూరుచేయబడ్డ మొత్తాలను వెంటనే కమీషన్‌చేత విడుదల చేయించుటకు సంప్రదింపులు జరుపడానికి నియోగిస్తూ రాష్ట్ర శాఖ ఒక తీర్మానం చేసినట్లు తెలుస్తున్నది.

ధన సహాయం చేసేందుకు లోగడ ఆమోదించబడ్డ మొత్తాలను యింకా విడుదల చేయక పోవటం న్యాయముగాలేదని తీర్మానములో పేర్కొనబడినది.

గతంలో (1960 లో డిసెంబర్ ఆఖరున) రాష్ట్రశాఖ కేటాయించబడ్డ మొత్తాలను తొందరగా సరఫరాచేయలేక పోయిందని దానికి కారణము ఆ సహాయం సంవత్సర ఆఖరులో అందటమే నని వివరించబడింది.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే బడ్జెట్ ప్రతిపాదనల మాదిరిగా సాధ్యమైనంతవరకు వస్తుశాలు పేర్కొంటూ ఖర్చులను ఉదాహరిస్తూ బడ్జెట్ అంచనాలను తయారు చేయాలని రాష్ట్ర ఖాదీ పరిశ్రమలబోర్డు నిశ్చయించింది. హరిజన, గిరిజన తెగలకు, వెనుకబడ్డ వర్గాలకు 15-8 శాతాల నిష్పత్తిలో మొత్తాలను బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని బోర్డు ఉద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది.

బోర్డు యీ క్రిందివారితో ఒక ఉపసంఘాన్ని నియమించింది. శ్రీఅనిల్ డే, మహ్మద్ అలీఖాన్ డా॥ ఆర్. వి. రావు శ్రీ కె. మధుసూదనరావు, ఎస్. నాగప్ప, శ్రీ టి. సాంబయ్య, డిప్యూటీ అభివృద్ధి శాఖ కమీషనర్ ఉపసంఘంలో సభ్యులు.

## ఒంగోలు మున్సిపల్ అప్పీలు తోసివేత

బాపట్ల కోర్టు తీర్పు

ఒంగోలు, ఫిబ్ర 8

ఒంగోలు పురపాలక సంఘము తరపున జరుపబడిన 1956 పన్నుల సవరణ చట్టవిరుద్ధమనియు, తెల్లనేరదనియు, ఒంగోలు న్యాయస్థానము వారితీర్పును ధ్రువపరుస్తూ, ఒంగోలు పురపాలక సంఘము వారి అప్పీలును త్రోసివేస్తూ బాపట్ల సబార్డినేటు జడ్జి శ్రీ జి.యన్. శాస్త్రిగారు తీర్పుచెప్పారు. ఈతీర్పును అనుసరించి ఒంగోలు పురపాలకసంఘం 1956 సంవత్సరమందలి సవరణ ప్రకారం పన్నులు వసూలు చేయరాదు.

సబార్డినేటు జడ్జి తమతీర్పులో పురపాలకసంఘ అధికారులు, పన్నులసవరణకుగాను వచ్చిన స్పెషల్ ఆఫీసరు తమ అధికారములను సక్రమముగా వినియోగించలేదనియు, మునిసిపల్ కమీషనుగారి అధికారములు స్పెషల్ ఆఫీసరుగారే వినియోగించుకొన్నారనియు, యీపన్నుల సవరణ కూడ చాల హడావిడిగా జరిగిపోయిందనియు, ముఖ్యమైన చట్టబద్ధమైన కొన్ని విధానములు ఉల్లంఘించబడినవనియు, పురపాలకసంఘ కమీషనరు పూర్తిచేయవలసిన కొన్ని భాగములు స్పెషల్ ఆఫీసరుగారే పూర్తి చేసినారనియు, పన్నులు హెచ్చింపు చేయుటకుగల కారణములు ఆరికార్డు పుస్తకములలో సక్రమముగా వివరింపబడలేదనియు, అందువలన పైకారణములేగాక మరి ఇతరములైన కారణములవలన కూడా యీ పన్నుల సవరణ చట్టవిరుద్ధమనియు. చెల్లనేరదనియు తీర్పుచెప్పుచు, ఒంగోలుకోర్టు వారి తీర్పును ధ్రువపరుస్తూ, ఒంగోలు పురపాలక సంఘము వారి అప్పీలును త్రోసివేశారు.

పురపాలక సంఘము తరపున శ్రీ యం. వెంకటేశ్వర్లు, పన్ను చెల్లింపుదారుల సంఘము (ఒంగోలు) తరపున శ్రీయుతులు కె. వి. శర్మ, కె. వి. సుబ్రహ్మణ్యం గారలు వాదించారు.

## చేనేత సప్తాహం

నిజామాబాద్, ఫిబ్రవరి 8

నిజామాబాదులో ఎనిమిదవ అఖిల భారత చేనేతసహకారసప్తాహం కేంద్ర సహకార బ్యాంకులో జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ అధ్యక్షత వహించారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ శ్రీ గోవిందరావు గీతాలం కార్ ఉత్సవాలకు ప్రారంభోత్సవము చేశారు.

చేనేత సంఘాధ్యక్షులు శ్రీ యు. బి. ఆనందరావు మాట్లాడుతూ, యిప్పుడు ప్రభుత్వము తగు సహాయం చేయుచున్నట్లే ఇక ముందు గూడ చేయగలదని చెప్పి సంఘము యొక్క సంవత్సర కార్యక్రమము గురించి వివరించారు. శ్రీ గోవిందరావు చేసిన ప్రసంగంలో యిలా చెప్పారు:

ప్రభుత్వముచేనేత సహకారసంఘం ద్వారా చేనేత కార్మికుల నిరుద్యోగ సమస్యను పరిష్కరించి వారి జీవయాత్రకు తోడ్పడుతున్నది. ప్రజలలో చేనేత బట్టలగురించి వివరముగ ప్రచారముచేయవలెనని,సప్తాహము యొక్క ఉద్దేశ్యమును చేనేత పరిశ్రమకుప్రచారముచేయుటయేనని ఆయనన్నారు. శ్రీబుచ్చయ్యకృతజ్ఞతలుతెలిపిరి. తదుపరి తేనీటి విందు ఏర్పాటు జరిగింది.

(మా. వి.)

## సిరుకొండలో పెద్దపులిపోరు

నిజామాబాదు, ఫిబ్రవరి 8

సిరుకొండ తా॥ ఆర్మూరు గ్రామములో ఒక పెద్ద పులి గడబిడ చేయుచున్నది. ఆగ్రామ ప్రజలు చాల భయపడుచున్నారు. ఆ మృగం కొన్ని గొర్రెలను చంపినదని తెలుస్తున్నది.

(మా. వి.)

## హైదాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి.

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, బుర్రోడ్కా, లోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధుల నిరూపణకు.

హైదరాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) షాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5691)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

రు. 1000/- బహుమతి

ఇప్పుడు మీరు విచారించనవసరములేదు. మీ సమస్యలు పరిపక్వమునకు వచ్చి కోరిన ప్రకారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ వేలికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన మనస్సుగల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు. ఎంతటి దూర ప్రదేశమునన్నున్న స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము వశీకరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుక

# 21 అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

## హైద్రాబాద్ 1961

### బహుమతులు పొందినవారి జాబితా

### క్వాలిటీ పోటీలు

1. అగర్‌బత్తి:-

1. మెసర్స్. ఎస్.ఆర్. రాజూస్ సుశీల ఫజ్ఞ్యామరీవర్కు (మొదటి బహుమతి) 2. మెసర్స్ గుల్బహార్ అండ్ కంపెని (రెండవబహుమతి) 3. శ్రీ అబ్దుల్ ఘనీ (మూడవ బహుమతి).

2. గాజులు:-

1. మెసర్స్ అహమద్ బ్యాంగిల్ స్టోర్ (మొదటిబహుమతి). 2 మెసర్స్ ఇఖ్ బాల్ బ్యాంగిల్ స్టోర్ (రెండవ బహుమతి), 3 అహమద్ బ్యాంగిల్ స్టోర్ (మూడవ బహుమతి).

3. బిస్కట్స్ అండ్ కన్ఫెక్షనరీ:-

1 మెసర్స్: జె బి. మఘారామ్ అండ్ కంపెని (మొదటి బహుమతి). 2. మెసర్స్: బ్రిటాన్ బిస్కెట్ కంపెని (ప్రయివేట్) లిమిటెడ్: (రెండవబహుమతి), 3. మెసర్స్: సాలే అండ్ కంపెని (మూడవ బహుమతి).

4. కేన్‌ఫర్నిచర్ అండ్ కొయ్య పని, ఫర్నిచర్:-

1. మెసర్స్: అనీసుల్ గర్భాఇన్‌సిస్ట్యూషన్ (మొదటిబహుమతి), 2. మెసర్స్: కేన్ అండ్ బంబూ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సెంటర్ (రెండవ బహుమతి). 3. అంజుమన్ ఖాదిమల్ ముస్లిమీన్ (మూడవబహుమతి).

5. కార్పెంట్ అండ్ డ్యూరీలు

1 మెసర్స్: ఆలిండియా ఏజన్సీ (మొదటిబహుమతి), 2 మెసర్స్: గవర్నమెంట్ హ్యాండిక్రాఫ్ట్సు అండ్ కాటేజ్ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (రెండవబహుమతి), 3. సూపరింటెండెంట్ సెంట్రల్ జైల్ (మూడవబహుమతి).

6. డైయింగ్ అండ్ అద్దకము:-

1. కాశ్మీర్-ఇ-మిల్లత్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ వర్క్స్ సెంటర్ లిమిటెడ్ (మొదటిబహుమతి). 2. మెసర్స్: న్యూ కాశ్మీర్ పులెస్ అండ్ సిల్క్‌ఖండార్ (రెండవబహుమతి). 3. శ్యామ్‌సుందర్ ప్రింటింగ్ వర్క్సు (మూడవబహుమతి).

7. అల్లిక:-

1. న్యూ కాశ్మీర్ పులెస్ అండ్ సిల్క్‌ఖండార్ (మొదటిబహుమతి) 2. గవర్నమెంట్ హ్యాండిక్రాఫ్ట్సు అండ్ కాటేజ్ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (రెండవబహుమతి) 3. విద్యాశాఖ (మూడవబహుమతి).

8. చేనేత చీరెలు.

1. మెసర్స్: సంగారెడ్డి సిల్క్ ఎంపోరియం (మొ. బహుమతి), 2. మెసర్స్: గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజ్ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (రెండవ బహుమతి), 3 దక్కన్ హ్యాండ్‌లూమ్ హౌస్ (మూడవ బహుమతి)

9. చేనేత బెడ్‌షీట్లు.

1. మెసర్స్ గురు టెక్స్‌టైల్స్ (మొ. బహుమతి, 2. మణిపూర్ హ్యాండ్‌లూమ్స్ (మొ. బహుమతి), 3. ఎమ్ ఎస్. టెక్స్‌టైల్స్ (రెండవ బహుమతి). 4.అమర్ జ్యోతి ఫాబ్రిక్స్ (మూ. బహుమతి).

10. చేనేత కర్టినులు:

1. మెసర్స్: గురు టెక్స్‌టైల్ (మొ. బహుమతి). 2 ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్ (రెం బహుమతి). 3. ఎమ్ ఎస్. టెక్స్‌టైల్స్ (మూ. బహుమతి).

11. తినుబండారశాలలు:

1. మెసర్స్: రీటా ఐస్ క్రీము కంపెని (మొ. బహుమతి). 2 జాజ్ ఐస్‌క్రీమ్ (రెండవ బహుమతి). 3 శ్రీ ఖాసిమ్ అలీ (మూ బహుమతి), 4. బొంబాయి ఐస్ క్రీమ్ (మూ. బహుమతి)

12 కొయ్యపని:

1. మెసర్స్ కాశ్మీర్ ఆర్టుఛాంబర్ (మొ. బహుమతి) 2. అజంతా ఫైన్ ఆర్ట్సు (రెండవబహుమతి), 3.టామీర్ ఇ-మిల్లత్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ వర్క్సు సెంటర్‌లిమిటెడ్ (3వ బహుమతి).

13. లెదర్ వస్తువులు:

1. మెసర్స్: గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజీ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (మొ బహుమతి). 2. బాటాషూ కంపెని ప్రైవేట్) లిమిటెడ్ (రెండవబహుమతి). 3. శాంతి నికేతన్ లెదర్ అండ్ కాటేజ్ ఇండస్ట్రీస్ (మూ.బహుమతి)

14 పరిమళద్రవ్యములు(అత్తర్)

1. మెసర్స్; వైట్ కాస్మెటిక్స్ (మొ. బహుమతి), 2. గుల్బహార్ కంపెని (రెండవ బహుమతి). 3. జుల్ఫే కాశ్మీర్ - హెర్ ఆయిల్ (మూ. బహుమతి).

15. పరిమళ ద్రవ్యములు: కాస్మెటిక్ (బి) కిం.మ్స్:

1. జుల్ఫే కాశ్మీర్ హెర్ ఆయిల్ (మొ.బహుమతి). 2. రాథర్ ట్రేడింగ్ కంపెని (రెండవ బహుమతి). 3. ఇ. ఎస్. పటాన్ వాల (మూ.బహుమతి)

16. పరిమళ ద్రవ్యములు. అగర్ నూనెలు:

1. స్వస్తిక్ ఆయిల్‌మిల్స్ లిమిటెడ్ బొంబాయి (మొ. బహుమతి), 2. జుల్ఫేకాశ్మీర్ హెర్ ఆయిల్. (2వ బహుమతి), 3. రాథర్ ట్రేడింగ్ కంపెని (మూ. బహుమతి).

17. పింగాణి:

1. దక్కన్ పార్సిలెన్ అండ్ యెనామిల్ వర్కుస్ లిమిటెడ్: (మొ. బహుమతి). 2. న్యూవైనా కార్నర్ (రెం. బహుమతి), 3. గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (మూ. బహుమతి)

18. మృన్మయ పాత్రలు:

1. ఎల్. గంగారామ్ సంఘి (మొ. బహుమతి), 2. ఇండియా ఆర్ట్ అండ్ పాటరీస్ (రెం. బహుమతి), 3 గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (మూ. బహుమతి).

19. ఉలెన్ దుస్తులు:

1. బొంబాయి హోజరీ మహల్ అండ్ డ్రెసెస్ (మొ. బహుమతి). 2. గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజీ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (రెం. బహుమతి). 3 కామీరే మిల్లత్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ వర్క్స్ సెంటర్ లిమిటెడ్ (మూ. బహుమతి)

20. రిబ్బన్లు:

ఓం ప్రకాశ్ రిబ్బన్ మర్చంట్స్ (మొ బహుమతి). 2. గులిస్తాన్ రిబ్బన్స్ (రెం. బహుమతి). 3.శ్రవణ్ కుమార్ రిబ్బన్ స్టోర్స్ (మూ. బహుమతి).

21. ఆట వస్తువులు

(కొయ్యబొమ్మలు):

1 గవర్నమెంట్ హ్యాండిక్రాఫ్ట్సు అండ్ కాటేజీ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (మొ బహుమతి), 2 శ్రీ ముని లోకయ్య (రెం. బహుమతి), 3 ఇండియన్ హ్యాండి క్రాఫ్ట్సు (మూ. బహుమతి).

22. ఆట వస్తువులు:

(లోహపువి): చిమన్ లాల్ మోహన్‌లాల్ దాస్త్రి (మొ. బహుమతి), 2. ముని లోకయ్య (రెం బహుమతి), 3. గౌతం టాయస్ (మూ. బహుమతి).

23. ఆట వస్తువులు (ప్లాస్టిక్):

1. ఇండియన్ జనరల్ స్టోర్స్ (మొ. బహుమతి), 2. చిమన్ లాల్ మోహన్‌లాల్ (రెం. బహుమతి). 3. తురల్ టాయిస్ (మూ. బహుమతి).

24. ఆటవస్తువులు

(గడ్డిబొమ్మలు)

1. గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజీ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం (మొ. బహుమతి), 2. ఇండియన్ హ్యాండిక్రాఫ్ట్సు (రెండవ బహుమతి), 3. మహిళా సంక్షేమ శాఖ (మూ. బహుమతి).

25. కొయ్యపని (ఫర్నిచర్):

1. అనీసుల్ గుర్భన్ ఇన్‌స్టిట్యూట్ (మొ. బహుమతి). 2. అంజుమన్ ఖాదిమల్ ముస్లిమిన్ (రెండవ బహుమతి). 3. గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్ట్సు అండ్ కాటేజీ ఇండస్ట్రియల్ సేల్స్ ఎంపోరియం (మూ.బహుమతి)

### కళాకారులపోటీ

రంగోలి:-

(1) సంప్రదాయమైన:-1.శ్రీమతి శకుంతలా విఠాల్‌కర్ (మొ. బహు. రు. 30). 2 శ్రీమతి నళిని (రె. బ. రు 20). 3. మిస్ ఇందిరా డి. ఐ. (మూ. బ రు. 10).

2. పుష్పగుచ్ఛములు

4. జి. ఇందిరా (మొ. బ. రు.30) 5. ఎస్. సుమతి (రె. బ. రు. 20) 6. జి. సీతారామలక్ష్మి (మూ. బ. రు 10)

8. ల్యాండు స్కోప్

7 విమల్ వాచాల్‌కర్ (మొ. బ. రు. 3 ). 8. రాజాని, శామపర్తు (రె బ రు 2)), 9. మిస్ హేమలత దత్తాత్రేయదాత (మూ.బ.రు.10)

4. చిత్తరువులు

10. బి. అల్ మాలి (మొ. బ. రు. 20) 11. కాళిందిగంగాఖేడ్‌కర్ (రె. బ రు. 20)

కేరికేచరు

12 శ్రీ సయ్యద్ ఘనీ(మొ. బ రు. 50), 13 శ్రీసయ్యద్ అహమద్ పరీఫ్ (రె బ రు. 30), 14 శ్రీ ఎమ్ ఆర్. కుమార్ (మూ బ రు 20)

వెదురుపని

15. శ్రీమతి ఎ. కె. కృష్ణవేణి (మొ. బ. రు. 50), 16. శ్రీనర్సమ్మ (రె. బ రు 30), 17. జి భవానమ్మ (మూ. బ. రు 20).

వడ్రంగము

18. శ్రీ మజీద్‌ఖాన్ (మొ. బ. రు 50). 19. సి.బి పాండు రెడ్డి (రె. బ. రు. 30), 20. పశ్యారెడ్డి (మూ. బ. రు 20).

అల్లిక (20 సం. పైన)

21. శ్రీమతి విమల్ బి.షా (మొ. బ. రు 60). 22.శ్రీమతిఖుర్షా ఎం. ఎ. ఖాన్ (రె. బ. రు. 40). 23. శ్రీమతి బిలింబా ఆడమ్స్ (మూ. బ. రు. 25). 24. శ్రీమతి నబీరాబేగం కన్‌సొలేషన్ రు. 15. 25. శ్రీమతి సత్యవతిసింధీ కన్‌సొలేషన్ రు. 15 26 శ్రీమతి కాజిమ్‌మొహసిన్ కన్‌సొలేషన్ రు. 15

(20 సం.లోపు)

27. శ్రీమతి రఫీక్ సుల్తానా (మొ. బ. రు. 60), 28. శ్రీమతి ఫాతిమాషఫి (రె బ. రు 15) 29. శ్రీమతి రాజేంద్రికౌర్ (రెం. బ. రు. 15). 30. బి లలిత (మూ. బ. రు. 20). 31. శ్రీమతి సయీదా బిస్మిల్లా.కన్‌సొలేషన్ రు. 10.

లక్క పని:

32. శ్రీహసన్ ఖాన్ (రె.బ రు 30). 33. శ్రీఆర్. యూనస్ ఖాన్ (మూ. బ. రు 20) 34 శ్రీఅహమద్ హుసేన్ ఖాన్ (కన్‌సొలేషన్ రు. 10) 35. శ్రీబి. నర్సింలు (కన్‌సొలేన్ రు.10).

బ్లాక్ మేకింగ్:

36. శ్రీమహ్మద్ ఇషాక్ (మొ. బ. రు. 50) 37. శ్రీ కె. కిషోరి (రె బ రు. 30) 38. శ్రీమహ్మద్ హబీబ్ అలీ (మూ. బ. రు. 20).

బొమ్మలు చేయుట:

39. శ్రీమతి అజ్‌మున్నీసా బేగం (రె. బ. రు. 30). 40. శ్రీమతిమున్నీ మున్నీసాయావర్ (మూ బ. రు. 2 ). 41. శ్రీమతి ఫూపియా బేగం కన్‌సొలేషన్ రు. 10. 42. శ్రీమతి కౌసార్ బక్షు కన్‌సొలేషన్ రు. 10 43 శ్రీమతి వి. కోటబాయ్ కన్‌సొలేషన్ రు. 10

చెప్పుల తయారి:

44. శ్రీ డి ముత్యాలు (మొ బ రు. 50) 45. శ్రీ వి బాలయ్య (రె. బ రు. 30). 46. శ్రీరామ్ ప్రసాద్ (మూ. బ రు.2 ). 47. శ్రీమహ్మద్ నిజాముద్దీన్ కన్‌సొలేషన్ రు 10.

కుట్టు పని:

48. శ్రీమతి ఖౌమరున్నీసా బేగం (మొ. బ రు మ తి రు. 50), 49 శ్రీమతి మిథిలేష్ మాథూర్ (రె. బహుమతి రు. 30), 50. శ్రీ మతి ఖుర్షా ఎమ్. ఎ. ఖాన్ (మూ. బహుమతి రు. 20). 51 శ్రీమతి అమీనా బాజ్ కన్‌సొలేషన్ రు. 10, 52. శ్రీమతి జీనతున్నీసా బేగం కన్‌సొలేషన్ రు 10.

పారిశ్రామిక డిజైనింగ్:

53. శ్రీ కె. లక్ష్మాగౌడ్ (మొ. బహుమతి రు. 75. 54 శ్రీ ఎమ్ హుమాయూన్ మీర్జా (రె. బహుమతి రు 50), 55. శ్రీ మహమ్మద్ యూనస్ (మూ. బహుమతి రు. 30) 56. శ్రీమతి మునీర్ రహమతుల్లా కన్‌సొలేషన్ రు. 20, 57. శ్రీ సయ్యద్ సిద్దిఖ కన్‌సొలేషన్ రు 20.

తోళ్ళ పరిశ్రమ నైపుణ్యము

58 శ్రీ బి. శ్రీధర్ నాండ్ (రె. బహుమతి రు. 3 ), 59. శ్రీ బి. అలమాలి (మూ. బహుమతి రు. 20). 60. శ్రీమతిఎం.గుణాగుంథన్ కన్‌సొలేషన్ రు. 15 61. శ్రీమతి ఎస్. సుమతి కన్‌సొలేషన్ రు. 15, 62. శ్రీమతి సకినాబేగమ్ కన్‌సొలేషన్ రు. 15

ఎంబ్రాయిడరి (20 సం॥ పైన)

63 శ్రీమతి అజీముున్నీసా (మొ బహుమతి రు. 50, 64. శ్రీమతి సయీదా ఆబిదా (రె బహుమతి రు. 30), 65. శ్రీమతి విమల్ బి. షా (మూ. బహుమతి రు. 20). 66. శ్రీమతి పుష్పకుమారి మాథూర్ కన్‌సొలేషన్ రు. 10, 67. శ్రీమతి పి ఎమ్. మాథూర్ కన్‌సొలేషన్ రు. 10.

20 సం॥ లోపు

68. తహేరా ఖాతూన్ (మొ బహుమతి రు. 30), 69. శ్రీ మతి సరళాకుమారి మాథూర్ (రె. బహుమతి రు. 20), 70. శ్రీమతిహృదయకుమారి మాథూర్ (మూ బహుమతి రు. 10). 71. శ్రీమతి హబీబా ఖాతూన్ కన్‌సొలేషన్ రు. 7, 72. శ్రీమతి జి ఇందిరా కన్‌సొలేషన్ రు. 7.

అంబర్ చరఖా

73. శ్రీమతి ఖుర్షిద్ బేగం (మొ. బహుమతి రు. 50) 74. శ్రీ మతి మున్వర్ ఖాటూన్ (రె బహుమతి రు. 30) 75. శ్రీమతి అమీనా బీ (మూ. బహుమతి రు 10) 76. శ్రీమతి పాజారిబేగమ్ (మూ. బహుమతి రు. 10-)

షూ మేకింగ్

77. శ్రీ లక్ష్మీరామ్ కవాజీ (మొ బహుమతి రు. 50) 78. శ్రీ డి. రామస్వామి (రె. బహుమతి రు. 30) 79 శ్రీ బి బాలయ్య (మూ బహుమతి రు. 20) 80. శ్రీ వి, బాలయ్య కన్‌సొలేషన్ రు. 10)

మగపు నేత

81. శ్రీ ఎమ్. కాయప్ప (రె. బహుమతి రు. 25) 82. శ్రీ బొగా రాజన్న (రె బహుమతి రు. 25.-) 83. శ్రీ మహమ్మద్ అబ్దుల్ కరీం (మూ. బహుమతి రు. 12) 84 శ్రీ గుజ్జం వెంకటేశం (మూ. బహుమతి రు. 12) 85. శ్రీ ముల్కారాజమ్ కన్‌సొలేషన్ రు. 10) 86. శ్రీ నీలప్ప చిశాన్: కన్‌సొలేషన్ రు. 10)

నూలు మేజోళ్ళు

87. శ్రీ మహమ్మద్ అబ్దుల్ సలీమ్ (మొ. బహుమతి రు. 60) 88. శ్రీ సర్దార్ అలీ- (రె. బహుమతి రు. 30) 89. శ్రీ మహమ్మద్ ఖాజా (మూ. బహుమతి రు. 20) 90. శ్రీ మీర్జాఫైదరలీ- కన్‌సొలేషన్ రు 10)

మృన్మయ పాత్రలు

91 శ్రీ ఎమ్. బాల్‌రాజ్ (మొ బహుమతి రు. 50) 92. శ్రీ వెంకటన్నస్యయ్య (రె. బహుమతి రు. 30-) 93. శ్రీ కె. రాజయ్య (మూ. బహుమతి రు. 20-)

కంసాలిపని

94 శ్రీ పి. వీరయ్య (మొ బహుమతి రు, 50) 95. శ్రీ బి. వెంకటాచారి (రె బహుమతి రు. 30) 96 శ్రీ ఆచారి (మూ. బహుమతి రు. 20-)

వస్త్రపు అద్దకం

97. శ్రీమతి సలీముున్నిసా (మొ. బహుమతి రు. 50) 98 శ్రీ సి. బాలరామ్ (రె. బహుమతి రు. 30) 99. శ్రీ భీమ్‌రావు మూ. బహుమతి రు. 20) 100. శ్రీ షేక్ జహీర్ కన్‌సొలేషన్ రు. 10-)

అలంకరణ (ప్రభుత్వ శాఖలు)

ప్రథమ కేటగిరి: 1 ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు, 2 పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, 3. స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీసు ఇన్‌స్టిట్యూట్, 4 ఇన్సూరేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంట్.

ద్వితీయ కేటగిరి: 1 కాటేజ్ ఇండస్ట్రీస్ (సేల్స్ ఎంపోరియం), 2. రీజియనల్ రిసెర్చి లేబొరేటరీ 3 ఇండస్ట్రియల్ ఎస్టేటు సనత్‌నగర్, 4 హైవేస్ డిపార్టుమెంటు.

తృతీయ కేటగిరి: 1. సెంట్రల్ రికార్డు. 2 ఫైన్ ఇయర్ ప్లాన్ పబ్లిసిటీ. 3 ఫిషరీస్ డిపార్టుమెంటు, 4 ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంటు. 5. ఏరిమిల్ హాట్‌బెండ్రి డిపార్టుమెంటు.

ఉత్తమకల్పనాశక్తిబహుమతి

1 శ్రీఏపి బుల్లా ద్వితీయబహుమతి "ఫ్లగ్ పిన్", 2 తుల్జాసింగ్ ద్వితీయబహుమతి "టవర్ క్లాక్", 3. ఏయమ్ ధార్ తృతీయబహుమతి "హాంక్ విండర్", 4 రాంభాలకృష్ణ రావుపలి తృతీయ బహుమతి "వుడ్ కట్టర్", 5 పి రామారావు మెరిట్ "ట్రెయ్యురేటింగ్ మెషిన్" 6 సయ్యద్ పాన్ మహమ్మద్ మెరిట్ "సైకిల్ రిక్షా", 7. శ్రీ భీమసేన్ రావు మెరిట్ "మేక్‌బాక్సు హోల్డర్", 8 శ్రీ జి. వి. సుబ్బారావు మెరిట్ "రేడియోకమ్-ఇంటర్ కమ్యూనికేషన్", 9. శ్రీ డి ఆర్. యస్. చార్ మెరిట్ పైప్ రోసీడర్ (బులక్ డ్రాన్), 10. శ్రీ డి.ఆర్ యస్. చార్ మెరిట్ అవార్డు "మస్కిట్ రోలర్" (బులక్ డ్రాను)

డెమానిస్ట్రేషన్ (ప్రభుత్వస్టాల్సు)

ప్రథమ క్యాటగిరి: స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్. ద్వితీయ క్యాటగిరి: 1 కాటేజ్ ఇండస్ట్రీస్ సేల్స్ ఎంపోరియం, 2 పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్, 3. సెంట్రల్ రికార్డు. తృతీయక్యాటగిరి: 1. ఫారెస్టుడిపార్టుమెంట్, 2. గవర్నమెంటు విలేజ్ ఇండస్ట్రీస్ అండ్ ఆర్టిసన్సు- ట్రయినింగు సెంటర్.

అలంకరణ(కో-ఆపరేటివుస్టాల్సు)

ప్రథమక్యాటగిరి: ది హైద్రాబాద్ హాండ్‌లూమ్ వీవర్సు సెంట్రల్ కో-ఆపరేటివు అసోసియేషన్.

ద్వితీయ క్యాటగిరి: 1. ఆంధ్రా హాండ్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ విజయవాడ. 2 సికింద్రాబాదు హాండ్ లూమ్ వీవర్సు కో-ఆపరేటివు లిమిటెడ్. 3 ది తమిర్-ఎ-నిల్లెట్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివు వర్క్సు సెంటర్ లిమిటెడ్.

తృతీయ క్యాటగిరి: 1.ది మైసూరు ప్రావిన్షియల్ సిల్కు హాండ్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివు సొసైటి. 2. ది మద్రాస్ స్టేట్ హాండ్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివు సొసైటి లిమిటెడ్. 3. ది సిద్దిపేట హాండ్‌లూమ్ కో-ఆపరేటివు సొసైటి లిమిటెడ్.

మిటెడ్ సంస్థలు (అలంకరణ)

ప్రత్యేక బహుమతులు.

1. మెస్సర్సు అల్విన్స్ మెటల్ వర్క్సు లిమిటెడ్. 2. మెస్సర్సు అజంజాహి మిల్స్ లిమిటెడు. 3. మెస్సర్సు బజాజ్ ఎలక్ట్రికల్సు లిమిటెడు. 4. మెస్సర్సు బావాగ్లాస్ అండు క్రాకరీస్ ప్రైవేటు లిమిటెడు. 5. మెస్సర్సు బెంగాల్ పాటరీస్ లిమిటెడు. 6. మెస్సర్సు బ్రూక్ బాండు లిమిటెడు, 7. మెస్సర్సు కలకత్తా కెమికల్ కంపెని లిమిటెడు, 8. మెస్సర్సు దివాన్‌బహద్దూర్ రామ్ గోపాల్ మిల్స్ లిమిటెడు. 9. మెస్సర్సు హైద్రాబాద్ కెమికల్స్ అండు ఫార్మాస్యుటికల్సు వర్క్సు లిమిటెడు. 10. మెస్సర్సు హైద్రాబాద్ సిగరెట్ ఫ్యాక్టరీ. 11. మెస్సర్సు ఇంపీరియల్ టుబాకో కంపెని ఆఫ్ ఇండియా లిమిటెడు. 12. మెస్సర్సు కళింగ ఇండస్ట్రీస్ లిమిటెడు. 13. మెస్సర్సు మోడి రేయాన్ సిల్క్‌మిల్సు లిమిటెడు. 14 మెస్సర్సు. నిర్మల్ ఇండస్ట్రీస్. 15. మెస్సర్స్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడు.

16 మెసర్స్: ఫార్గా టూల్స్ కార్పొరేషనులిమిటెడ్, 17. మెసర్స్ శక్తి మిల్స్ లిమిటెడ్, 18 మెసర్స్: సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్. 19. మెసర్స్: సర్ సిల్కు లిమిటెడ్, 2 . మెసర్స్: వజీర్ సుల్తాన్ టుబాకో కంపెని లిమిటెడ్.

అలంకరణ (ఇతర స్టాల్సు)

ప్రథమ క్యాటగిరి: 1. మెస్సర్సు కార్బాజా తిరా తిలిస్మాత్, 2. మెసర్సు:సంగారెడ్డిసిల్కు ఎంపోరియం. 3. మెసర్సు:శ్రీఅంబాల్ అండ్ కంపెనీ. 4. మెసర్సు:జె బి.మంఘారామ్ అండ్ కంపెని.

ద్వితీయక్యాటగిరి:- 1 మెసర్సు: ఆర్. నానక్‌రాం, 2 మెసర్స్: బదాల్ రాంలక్ష్మీనారాణ.

తృతీయ క్యాటగిరి:- 1. మెసర్సు: జనతా ఫార్మాస్యూటికల్ వర్క్సు, ఢిల్లీ, 2. మెసర్సు గుల్ బహార్ అండ్ కంపెని.

డెమానస్ట్రేషన్ (కో-ఆపరేటివ్ సంస్థలు)

ప్రథమ క్యాటగిరి:- 1. ది హైద్రాబాద్ హాండ్‌లూమ్ వీవర్సు సెంట్రల్ కో- ఆపరేటివ్ అసోసియేషను లిమిటెడ్, 2. ది మైసూర్ ప్రావిన్షియల్ సిల్కు హాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటి. 3. మెసర్సు ఆంధ్రాహాండ్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివు సొసైటి లిమిటెడ్, విజయవాడ 4. మెస్సర్సు: సికింద్రాబాదు హాండ్‌లూమ్ వీవర్సు కో- ఆపరేటివు లిమిటెడ్.

ద్వితీయ క్యాటగిరి: 1. ది. మద్రాస్ స్టేట్ హాండ్‌లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, 2. మెసర్స్: హుస్సామియా డ్రెస్సెస్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటి.

తృతీయ క్యాటగిరి: 1. మెసర్స్ ఎమ్మిగనూర్ కో-ఆపరేటివ్ వీవర్స్ సొసైటి లిమిటెడ్.

ఉత్తమ సమాచారము, ప్రచారము చేసిన వాటికి ప్రత్యేక బహుమతులు

1. నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్, 2. సెంట్రల్ రైల్వే. 3. పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్ డిపార్టుమెంట్. 4 పోలీసు డిపార్టుమెంటు, 5. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు, 6. వెయిట్స్ అండ్ మెజర్స్ డిపార్టుమెంటు.

జాతీయ, సాంఘిక సంస్థలలో పాల్గొని సహకరించిన వారికి ప్రత్యేక బహుమతులు:

1 హరిజన సేవక సంఘము, 2. అనీసుల్ గుర్భాసంస్థ, 3 హిందూ కుష్ఠునివారణసంఘము, 4 అంజుమన్ ఖాదిమల్ ముస్లిమిన్, 5. ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషియల్ వర్క్.

ప్రత్యేక సర్వీసు చేసిన వారికి ఉత్తమ బహుమతులు:

1. మెసర్స్: శాపార్ అండ్ కం; ఎలక్ట్రికల్, కాంట్రాక్టర్లు, 2. మెసర్సు: ఎం. ఆర్. లింగయ్య తట్టి కాంట్రాక్టర్, 3. మెసర్స్: మ్యూజికల్ వేవ్స్ మైక్ కాంట్రాక్టర్, 4 మెసర్స్ ముంతాజ్ అండ్ కో; ఫర్నీచర్ కాంట్రాక్టర్.


## పెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఫిబ్రవరి 8

| | |
|---|---|
| బంగారం | 141.00 |
| ఆర్నోక్ చిపులు | 141-25 |
| సవరన్ | 92-0 |
| పెండి 1 0తు. | 248-0 |
| చిల్లర | 2-47 |




అణుశక్తి చోదిత జలాంతర్గామి జార్జి వాషింగ్టన్: రెండో ప్రపంచం





మెసర్స్ కల్వకుర్త్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, ఫిబ్రవరి 8

(క్వింటల్ ధరలు)

| | |
|---|---|
| నానకరాంలు | 52-00 54-50 |
| గర్కులు | 47-00 50-00 |
| పాలకుర్కులు | 52-00 54-50 |
| 24 నంబర్లు | 61-00 65-00 |
| బంగారుతీగెలు | 68-00 67-00 |
| గుజ్జలు | 54 00 55-50 |
| గొట్టెలియ్యం | 45-00 49-00 |
| కుసుమలియ్యం | 58-10 58-50 |
| దొడ్డియ్యం | 50-00 52-50 |
| పెంబర్లు గో. | 54-00 56-00 |
| సాంబర్లు | 63-50 67-50 |
| కొత్తసాంబర్లు | 58-00 62-50 |
| నూకలు | 81-00 41-00 |
| వరంగల్ సాం. పా. | 73-50 74 00 |
| బస్సి గోధుమలు | 48-00 52-00 |
| ఉస్మలు | 55-00 57-00 |
| కందులు పెద్దవి | 86 00 87-50 |
| కందులు చిన్నవి | 81 50 84-00 |
| పిసుములు | 50-00 54-00 |
| పెసలు | 44-00 45-50 |
| తెల్లం కొ. | 85-00 88 00 |
| పెసర్లు కొ. | 50-00 59-50 |
| తెల్లజొన్నలు | 41-00 44-00 |
| పచ్చజొన్నలు | 80-00 82-00 |
| మిరపకాయలు | 90-00 188-00 |
| పసుపు | 97.00 101-00 |
| ఉల్లిగడ్డ కొ. | 12-00 18-00 |
| చింతపండు కొ. | 55-00 85-00 |
| నల్లనువులు | 82-50 88-00 |
| తెల్లనువ్వులు | 124-00 140-00 |
| వడ్లు | 40-00 41-00 |
| పెద్ద కందిపప్పు | 54-00 56-50 |
| చిన్న కందిపప్పు | 48-00 50-50 |
| పెసరపప్పు | 55-00 59-00 |
| పెసరపప్పు | 64-00 65-00 |
| మినుపపప్పు | 68-00 70-00 |
| అముదాలు | 59-00 61-00 |
| లంకపిండి | 41-00 42-50 |
| ఇలాలిదాన చి॥ 18 | 75-00 78-00 |
| యెర్రనువ్వులు | 124-00 180-00 |
| యెర్ర జొన్నలు | 48-00 50-50 |
| అల్లం | 45-00 55-00 |
| యెల్లిగడ్డ | 40-00 55-00 |
| పల్కునూనె | 198-75 |
| ధనియాలు | 75 00 97-00 |
| పల్లికాయలు | 64-00-100 |
| శర్కరిగోధుమలు | |
| లంకపప్పులు | 89-00 |
| యెర్రగోధుమలు | 42-00 46-00 |



## కావలెను

ఈ క్రిందిచోట్ల గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజంట్లు కావలెను.

1. సూర్యాపేట - నల్లగొండజిల్లా.
2. ఖమ్మం - ఖమ్మంజిల్లా.

వివరములకొరకు వెంటనే వ్రాయండి.

మేనేజరు,
గోలకొండ పత్రిక,
హైద్రాబాద్.



## 11-2-61 శనివారము విడుదల

శ్రావ్యమైన సంగీతముతో పేదలకు ఉత్తమవినోదమునిచ్చు రసవత్తర కథావస్తువు.

ప్రభాత్ ఫిల్మ్స్

## ఏక్ ఫూల్-చార్ కాంటె

తా॥ సునీల్ దత్, వహీదా రెహమాన్, ధుమల్; డేవిడ్, రషీద్ ఖాన్ & జానీవాకర్.

★

దర్శకత్వం:
ఛప్పి సోని.

సంగీతం:
శంకర్ జైకిషన్.

లిబర్టి బషీర్‌బాగ్. | ప్రకాష్ మంగల్‌హాట్. | ??? సికింద్రాబాద్.

లిబర్టి & ప్రకాష్‌లలో శని, ఆది, సోమవారములు 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30 మరియు 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.



1961 క్యాలెండర్‌లో ఇమిడ్చిన మీ ఫొటోల పొందుటకు

శ్రీలకు ఆఖరిరోజు

ఫిబ్రవరి 10వ తేదీ తర్వాత మీ ఫొటోలియిమిడ్చిన 1961 క్యాలెండర్లను రాజా ప్రకాశగార్డి కోఠికి ఎదుటగల మా అమ్మకపు డిపోలో ఉ॥ 10-00 నుండి, సా॥ 5-00 గం॥ మధ్యన పొందగలరు.